




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 | సంచిక : 319 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 24 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం

- అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు వెల్లడి
- సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయన్న సీఎం
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రిజర్వేషన్లను తీసేశాకే తెలంగాణలో మాట్లాడాలని డిమాండ్
- తమ రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరగా ఆమోదిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించినట్లు చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించామని తెలిపారు.
ఈ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లు అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే కేంద్రం త్వరగా బిల్లును ఆమోదించాలని కోరారు.
రిజర్వేషన్ల అంశంపై బీజేపీ నాయకత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తొలగించాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అంటున్నారని, కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం ఉంటుందా? అని ప్రశ్నించారు.
ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించాకే బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాలను పేర్కొనలేదని అన్నారు. తమకు ఏ కులం లేదని 3.99 శాతం మంది చెప్పారని ముఖ్యమంత్రి అన్నారు. కులగణన సర్వే డేటాను ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో పెడతామని అన్నారు. తాము కల్పించే రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదని స్పష్టం చేశారు. పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం నిబంధన దాటిపోయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డురాని నిబంధనలు బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తున్నాయా? అని ధ్వజమెత్తారు. కేంద్ర పదవుల్లోనూ బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీని తొలగించారని, ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారని ఆయన అన్నారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.



# పునరుద్ధరించకపోతే జైలుకే..

- కంచ గచ్చిబౌలి చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సీరియస్
- కంచగచ్చిబౌలిలో చెట్ల నరికివేతపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు
- నరికిన చెట్ల స్థానంలో మొక్కలు పెంచాలన్న కోర్టు
- పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులను జైలుకు పంపిస్తామని హెచ్చరిక

**హైదరాబాద్ పెన్ పవర్:**కంచగచ్చిబౌలిలో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు ఈరోజు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. నరికిన చెట్ల స్థానంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పునరుద్ధరించాలని అధికారులకు సూచించింది. లేదంటే అధికారులను జైలుకు పంపిస్తామని మరోమారు హెచ్చరిం చింది. ఈ మేరకు హెచ్ సీయూ సమీపంలోని కంచగచ్చిబౌలి భూముల వివాదంపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ భూమిలో పర్యావరణ పునరుద్ధరణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మంగళవారం దాఖలు చేసిన అఫిడవిట్ ను ధర్మాసనం పరిశీలించింది. గత విచారణలో

వివరాలు 2లో..

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు షాక్..

**ఆ కేసు రీ ఓపెన్.. కోర్టు సమన్లు జారీ**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు బుధవారం (జులై 23) గుంటూరు కోర్టు సమన్లు జారీ చేయటం సంచలనంగా మారింది. ఎన్నికల ముందు నమోదైన కేసు.. కూటమి ప్రభుత్వం విత్ డ్రా చేసుకున్న తర్వాత మళ్లీ రీ ఓపెన్ కావడం చర్చనీయాంశంగా మారింది. ఏపీలో 30 వేల అమ్మాయిలు మిస్సింగ్ కు వాలంటీర్లే కారణమని ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కొంత మంది అప్పట్లో ఫిర్యాదు చేయగా.. గత ప్రభుత్వం కేసు నమోదు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం రాగానే ఆ కేసు విత్ డ్రా చేసుకున్నారు. లేటెస్ట్ గా కేసు రీఓపెన్ చేయాలని జడా శ్రావణ్ కుమార్ వాలంటీర్ల తరుపున పిటిషన్ వేశారు. పిటిషన్ ను

వివరాలు 2లో..



# ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

- ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని కేంద్రం చెబుతుందా? అని వ్యాఖ్య
- కేంద్ర ప్రభుత్వం అలా చెప్పదు.. కానీ అదే నిజమన్న రాహుల్ గాంధీ
- కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**భారత్ - పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకు పాతికసార్లు చెప్పారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు

వివరాలు 2లో..

# బొగత జలపాతం తాత్కాలిక మూసివేత...

**ఆ జలపాతాలు శాశ్వత మూసివేత**



- ఈ నెల 26వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం
- కుండపోత వర్షాల కారణంగా పరవళ్లు తొక్కుతున్న జలపాతం
- భద్రతా కారణాల దృష్ట్యా మూసివేత
- ముత్యందార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాల శాశ్వత మూసివేత

వివరాలు 2లో..

# వినియోగదారులకు నేరుగా విక్రయం.. మింత్రాపై ఈడీ కేసు నమోదు

- ఎఫ్‌డీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ. 1,654 కోట్ల అవకతవకలకు పాల్పడినట్లు గుర్తింపు
- హెూల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ ముసుగులో రిటైల్ ట్రేడ్‌ను నిర్వహిస్తున్నట్లు గుర్తింపు
- ఫెమా నిబంధనలు ఉల్లంఘిస్తోందంటూ ఈడీ కేసు నమోదు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆన్‌లైన్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ఈ-కా మర్స్ వేదిక 'మింత్రా'పై ఈడీ కేసు నమోదు చేసింది. ఎఫ్‌డీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ. 1,654 కోట్ల మేర అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించి ఫారిన్ ఎక్స్ఛేంజీ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) కింద కేసు నమోదు చేసింది. మింత్రాతో పాటు, అనుబంధ సంస్థలు, డైరెక్టర్లపై అభియోగాలు మోపింది. హెూల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ

వివరాలు 2లో..

# ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం

- ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు
- రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఈసీ బిజీ
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఈసీ ఎన్నికల నిర్వాహణ
- ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు



**పెన్ పవర్ డెస్క్:**జగదీప్ ధన్‌కడ్ రాజీనా మాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పద వి కోసం త్వరలో ఎన్నికలు జర గనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను

వివరాలు 2లో..

# బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదు

- తెలంగాణ ముఖ్యమంత్రి పీఠం.. ధర్మపురి అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు
- మధ్యప్రదేశ్‌లో వరుసగా బీసీ నాయకులే ముఖ్యమంత్రులుగా ఉన్నారని వెల్లడి
- మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా



**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నాయకుడు ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా ఆసక్తికరంగా స్పందించారు. బీజేపీలో కుల రాజకీయాలకు స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ నాయకుడు శివరాజ్ సింగ్ చౌహాన్ మధ్యప్రదేశ్‌లో ఇరవై సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగారని గుర్తు చేశారు. ఆయన తర్వాత కూడా అక్కడ బీసీ నాయకుడినే ముఖ్యమంత్రిగా నియమించారని తెలిపారు.

వివరాలు 2లో..

# డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరి నుంచి కీలక సమాచారం సేకరించాం!

- హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న తొమ్మిది మంది అరెస్టు
- అరెస్టైన ఇద్దరు కీలక వ్యక్తులకు ముంబై డ్రగ్స్ వ్యాపారులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తింపు
- నిందితుల నుంచి రూ. 69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**దహైదరాబాద్ నగరంలో డ్రగ్స్ విక్రయిస్తున్న తొమ్మిది మందిని అరెస్టు చేశామని, అందులో రవివర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తుల నుంచి ముఖ్యమైన సమాచారం సేకరించామని నగర సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నగరంలో డ్రగ్స్ విక్రయిస్తుండటంతో హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు వారిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్టసీ, ఒక తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీవీ ఆనంద్ కేసు వివరాలను వెల్లడించారు. డ్రగ్స్ కేసులో అరెస్టైన వారిలో ఇద్దరు కీలక వ్యక్తుల నుంచి ముఖ్యమైన సమాచారం సేకరించామని తెలిపారు. వారిలో రవివర్మకు ముంబైకి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, అక్కడ వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని తెలిపారు. అతడి నుంచి నిందితులు హైదరాబాద్‌కు కొకైన్ తీసుకు వస్తున్నారని వెల్లడించారు. ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని అరెస్టు చేయడంతో ఈ ముఠా గుట్టు రట్టయిందని తెలిపారు. నిందితుల నుంచి రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తోన్న పవన్ భాటీని కూడా అరెస్టు చేసినట్లు సీవీ ఆనంద్ తెలిపారు. హేమసింగ్ అనే వ్యక్తితో కలిసి పవన్ డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు.

# తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ లకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్

- 2023 బ్యాచ్ ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్
- ఆరుగురికి సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు
- నారాయణఖేడ్ సబ్ కలెక్టర్‌గా ఉమాహారతి

**హైదరాబాద్ పెన్ పవర్::**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుం ది. 2023 బ్యాచ్

వివరాలు 2లో..

# ఇప్పుడు రాలేను.. జూలై 28న విచారణకు వస్తా: సిట్ నోటీసులకు బండి సంజయ్ రిప్లై

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్?కు సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. 2025, జూలై 24న విచారణకు హాజరై సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని సిట్ కోరింది. ఈ క్రమంలో సిట్ నోటీసులపై బుధవారం (జూలై 23) బండి సంజయ్ స్పందించారు. వర్షకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతోన్న నేపథ్యంలో విచారణకు హాజరు కాలేనని సిట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. 2025, జూలై 28న విచారణకు

వివరాలు 2లో..



# ఎడిటర్ వ్యూ

## రాజాసింగ్ పై బీజేపీ నిర్ణయం మారిందా? పార్టీ నాయకత్వం ఆలోచన అదేనా?

గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. ఇందుకు కారణం రాజాసింగ్ కూడా కూడా వెనక్కుతగ్గడమే కారణమని సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. దీంతో పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నెల 11వ తేదీన రాజీనామాను ఆమోదిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తర్వాత రాజాసింగ్ మాత్రం తాను ఏ పార్టీలో చేరనని, తాను మోదీ, అమిత్ షాలకు వీర విధేయుడినని ప్రకటించుకున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమన్నా తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని రాజాసింగ్ తెలిపారు. అదే సమయంలో గోషామహల్ బీజేపీకి అడ్డా అని, ఇక్కడ ఎవరు పోటీ చేసినా విజయం ఖాయమని ఆయన అన్నారు.

**విరమించుకుందా?**

మరొక వైపు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన నాయకత్వం ఆయన ఎమ్మెల్యే పదవి విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. సహజంగా పార్టీకి రాజీనామా ఆమోదించిన తర్వాత పార్టీ నాయకత్వం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కు ఈ విషయాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. పార్టీ బీఫారం పై పోటీ చేసి గెలుపొందిన రాజాసింగ్ ను స్పీకర్ ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేసే అవకాశముంటుంది. కానీ బీజేపీ నాయకత్వం మాత్రం రాజీనామాను ఆమోదించి దాదాపు పన్నెండు రోజులవుతున్నా స్పీకర్ కు లేఖ రాయకపోవడంతో తిరిగి రాజీనామాపై ఆలోచన చేస్తుందని చెబుతున్నారు. రాజాసింగ్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు పక్కా హిందుత్వ వాదిగా ముద్రపడటంతో ఆయనను బయటకు పంపించే ప్రయత్నాన్ని విరమించుకుందని చెబుతున్నారు.

**తగ్గినట్లుగానే...**

దీనికి తోడు రాజాసింగ్ కూడా బీజేపీ తన రాజీనామా ఆమోదించిన తర్వాత చాలా తగ్గినట్లు కనిపిస్తుంది. రాజీనామా ఆమోదించిన తర్వాత ఎలాంటి పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేయకపోవడంతో పాటు తాను మోదీ, షాలకు విధేయుడినని ప్రకటించుకోవడం కూడా మళ్లీ బీజేపీలో కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అర్థమవుతుంది. దీనికి తోడు తాజాగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చేసిన కామెంట్స్ కూడా ఇందుకు ఊతమిస్తున్నాయి. రాజా భాయ్ ఎక్కడున్నా గౌరవిస్తామని అరవింద్ అన్నారు. ఆయన సస్పెండ్ కాలేదు పార్టీకి రాజీనామా మాత్రమే చేశారన్న అరవింద్, పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం తీసుకోవచ్చని కూడా తెలిపారు. కొన్ని విషయాల్లో మనస్తాపం చెంది రాజా భాయ్ రాజీనామా చేశారని ధర్మపురి అరవింద్ అనడం కూడా రాజాభాయ్ రిటర్న్ అవుతారన్న టాక్ వినిపిస్తుంది.

# పునరుద్ధరించకపోతే జైలుకే..

- మొదటి పేజి తరువాయి

ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. కంచగచ్చిబౌలి భూముల్లో పనులు నిలిపివేసి పర్యావరణ పునరుద్ధరణకు కృషి చేస్తున్నట్లు అఫిడవిట్ లో పేర్కొంది. ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ ను పరిశీలించడానికి సమయం కావాలని అమికస్ క్యూరీ కోరడంతో సుప్రీం ధర్మాసనం విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది. కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సుమోటో విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. గత విచారణలో సీజేఐ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్ల నరికివేతను వెంటనే నిలిపివేసి, నరికిన చెట్ల స్థానంలో మొక్కల పెంపకం చేపట్టాలని ఆదేశించింది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా ఉన్నతాధికారులంతా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది. కంచగచ్చిబౌలి అటవీ ప్రాంతంలోనే ప్రత్యేకంగా జైలు నిర్మించి అధికారులను అందులోనే ఖైదు చేయాలని పోలీస్ శాఖను ఆదేశిస్తామని వ్యాఖ్యానించింది. పర్యావరణ పునరుద్ధరణకు చర్యలు చేపట్టి, పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు తీసుకున్న చర్యలను కోర్టుకు తెలియజేయాలంటూ విచారణను వాయిదా వేసింది. తాజాగా ఈరోజు కంచగచ్చిబౌలి భూముల కేసును విచారించింది.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు షాక్..

- మొదటి పేజి తరువాయి

స్వీకరించిన గుంటూరు కోర్టు.. కేసుకు నెంబర్ ఇచ్చి పవన్ కల్యాణ్ కు సమన్లు జారీ చేసింది.

వైసీపీ పాలనలో రాష్ట్రంలో 30 వేల మంది యువతులు అదృశ్యమయ్యారని, ఈ ఘటనలకు వాలంటీర్లే కారణమంటూ అప్పట్లో సంచలన వ్యాఖ్యలు చేశారు పవన్. వాలంటీర్లు వైసీపీ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సేకరించిన డేటానే ఇందుకు కారణమని అప్పట్లో ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై అప్పటి వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లతో ఫిర్యాదులు చేయించింది.

ఆ తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక.. ఈ పిటిషన్ ను క్వాష్ చేయాలంటూ పవన్ కల్యాణ్ పిటిషన్ దాఖలు చేయటంతో విచారణ జరిపిన హైకోర్టు స్టే విధిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం కేసును ఉపసంహరించుకుంది.

ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణలు ఎన్నికల సమయంలో పలు చర్చలకు దారి తీశాయి. జగన్ ప్రభుత్వంలో నిజంగానే అమ్మాయిలు మిస్సయ్యారా అనే కోణంలో చర్చ జరిగింది. అయితే పవన్ చేసినవి అసత్య ఆరోపణలు అని అప్పట్లో కొందరు

విమర్శించారు. ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని వైసీపీ ఖండించింది. కేంద్ర హోంశాఖ రిపోర్టును ఉంటకిస్తూ.. పవన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రులు, ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. వాలంటీర్లు కేసులు వేశారు. ఎన్నికల్లో గెలిచి, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వం కేసును ఉపసంహరించుకుంది. అయితే ప్రస్తుతం జడా శ్రవణ్ మరోసారి పిటిషన్ వేయడంతో కేసు రీ ఓపెన్ అయ్యింది.

## బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదు

- మొదటి పేజి తరువాయి

బీజేపీ పాలిత అనేక రాష్ట్రాల్లో బీసీ నేతలే ముఖ్యమంత్రులుగా ఉన్నారని ఆయన వెల్లడించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని ఆయన అన్నారు. ఆరు నెలల్లోనే పరిస్థితులు పూర్తిగా మారిపోతాయని జోస్యం చెప్పారు. మీరు ముఖ్యమంత్రి అవుతారా అని విలేకరులు అడగగా, తనను అభిమానించే వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఇప్పుడు రాలేను.. జూలై 28న విచారణకు వస్తా: సిట్ నోటీసులకు బండి సంజయ్ రిప్లై

- మొదటి పేజి తరువాయి

హాజరు అవుతానని తెలిపారు. కాగా, రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఓ వైపు నిందితులను విచారిస్తూనే.. మరోవైపు బాధితుల నుంచి స్టేట్మెంట్లు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి బండి సంజయ్?కు సిట్ నోటీసులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని కోరింది. సిట్ నోటీసుల మేరకు 2025, జూలై 24న విచారణకు హాజరవుతానని బండి సంజయ్ తెలిపారు. కానీ పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో జూలై 24న విచారణకు రాలేనని బండి సంజయ్ సిట్ అధికారులు సమాచారం ఇచ్చారు. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని పలుమార్లు బండి సంజయ్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు రాజకీయ నాయకుల స్టేట్మెంట్లను సిట్ రికార్డ్ చేసింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఫహీం ఖురేషి తదితర నేతల వాంగ్మూలాలను సిట్ నమోదు చేసింది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం

- మొదటి పేజి తరువాయి

నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది. అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొంటూ జగదీప్ ధన్‌కడ్ సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి నిన్న ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హోంశాఖకు పంపారు. కేంద్ర హోంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది.

## ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

- మొదటి పేజి తరువాయి

ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేవలం కాల్పుల విరమణ మాత్రమే కాదని, చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు. "కేంద్రం ఏమని చెబుతుంది? ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని చెబుతుందా? కానీ అలా చెప్పలేరు. అయితే అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు, మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు? అది ఆయన పని కాదు కదా, ప్రధానమంత్రి సమాధానం ఇవ్వడం లేదు" అని రాహుల్ గాంధీ అన్నారు. భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అన్నారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే, ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లలేదని అన్నారు.

## వినియోగదారులకు నేరుగా విక్రయం.. మింత్రాపై ఈడీ కేసు నమోదు

- మొదటి పేజి తరువాయి

ముసుగులో మింత్రా, దాని అనుబంధ సంస్థ మల్టీ బ్రాండ్ రిటైల్ ట్రేడ్‌ను నిర్వహిస్తున్నాయని, ఇది ఎఫ్‌డీఐ నిబంధనలకు విరుద్ధమని ఈడీ పేర్కొంది. మింత్రా తాము హోల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ వ్యాపారంలో నిమగ్నమై ఉన్నామని చెబుతూ విదేశీ పెట్టుబడిదారుల నుంచి వేల కోట్ల రూపాయలు స్వీకరించింది. తమ ఉత్పత్తులను ఎక్కువగా వెక్టర్ ఈ–కామర్స్ ప్రైవేటు లిమిటెడ్ అనే సంస్థకు విక్రయించింది. ఆ సంస్థ ఆ ఉత్పత్తులను రిటైల్ కస్టమర్లకు అమ్మింది. వాస్తవానికి మింత్రా, వెక్టర్ ఈ–కామర్స్ ఒకే గ్రూపునకు చెందిన కంపెనీలుగా ఈడీ గుర్తించింది.

మింత్రా హోల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ వ్యాపారం చేస్తున్నామని చెప్పినప్పటికీ వాస్తవానికి మల్టీ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు ఈడీ గుర్తించింది. హోల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ అంటే ఉత్పత్తులను రిటైలర్లకు లేదా హోల్‌సేల్ దుకాణాలకు విక్రయించవచ్చు. కానీ వినియోగదారులకు నేరుగా అమ్మకాలు జరపరాదు. మింత్రా తమ ఉత్పత్తులను వెక్టర్ ఈ–కామర్స్ కు విక్రయించి

ఆ సంస్థ ద్వారా రిటైల్ కస్టమర్లకు చేరేలా చూస్తోంది.

అంతేకాకుండా, హోల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ సంస్థలు తమ గ్రూప్ కంపెనీలకు కేవలం 25 శాతం విక్రయాలు మాత్రమే జరపాలి. కానీ మింత్రా వెక్టర్ ఈ–కామర్స్‌కు వంద శాతం ఉత్పత్తులను విక్రయిస్తోంది. ఒకే గ్రూపునకు చెందిన సంస్థకు ఇలా పూర్తి విక్రయాలు జరపడం ఫెమా నిబంధనలు ఉల్లంఘించడమేనని ఈడీ కేసు నమోదు చేసింది.

## బొగత జలపాతం తాత్కాలిక మూసివేత...

### ఆ జలపాతాలు శాశ్వత మూసివేత

- మొదటి పేజి తరువాయి

తెలంగాణలోని ప్రముఖ బొగత జలపాతాన్ని తాత్కాలికంగా మూసివేయాలని తెలంగాణ అటవీ శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున, ములుగు జిల్లాలోని వాజేడు వద్ద ఉన్న బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తోంది. పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అటవీ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 26వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు జలపాతం మూసి ఉంటుందని ములుగు జిల్లా అటవీ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అలాగే, ముత్యందార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాలను శాశ్వతంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. పర్యాటకులను ఆయా జలపాతాల వద్దకు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ సూచనలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు కేసు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

## తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ లకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్

- మొదటి పేజి తరువాయి

ఐఏఎస్ అధికారులకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఆరుగురు ఐఏఎస్ అధికారులకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇచ్చారు. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్‌గా ఉమాహారతి, భైంసాకు అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్మూర్‌కు అభిజ్ఞాన్ మాల్వియా, కల్లూరుకు అజయ్ యాదవ్, భద్రాచలానికి మృణాళ్ శ్రేష్ఠ, బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా మనోజ్‌ను నియమిస్తూ సీఎస్ రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు.

## నారా లోకేశ్ చొరవతో... విశాఖకు పెట్టుబడుల వెల్లువ!

ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పేరుమోసిన కంపెనీలు వస్తున్నాయి. తద్వారా విశాఖ మహానగర రూపురేఖలు మారబోతున్నాయి. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన 9వ ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో ఐటీ రంగంలో రూ.20,216 కోట్ల పెట్టుబడులు... 50,600 ఉద్యోగాలు కల్పించే నాలుగు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. గత ఏడాది కాలంలో మంత్రి లోకేశ్ చేస్తున్న కృషితో విశాఖ ఐటీ హబ్ గా రూపుదిద్దుకోనుంది. ఇటీవల మంత్రి లోకేశ్ బెంగుళూరు పర్యటన సందర్భంగా 35 వేల ఉద్యోగాలు కల్పించే రెండు ప్రముఖ సంస్థలతో ఒకేరోజు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ రెండు సంస్థలకు తాజాగా జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో పచ్చజెండా ఊపారు. ఆ రోజున ఎంఓయూలు కుదుర్చుకున్న సత్వ డెవలపర్స్ సంస్థ విశాఖ మధురవాడలో రూ.1500 కోట్ల పెట్టుబడులు, 2 5 వేల ఉద్యోగాలు.. ఏఎన్ఎస్ఆర్ సంస్థ రూ.1000 కోట్ల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని ఏర్పాటుచేయడం ద్వారా 10 వేలమందికి ఉద్యోవగాశాలు కల్పించనుంది. అదేవిధంగా ఎస్ఐపీబీ ఆమోదించిన మరో ప్రముఖ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో డేటా సెంటర్ పై మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనిద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇదిలావుండగా విశాఖ ఎండాడలో బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,250కోట్లతో వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. తాజా ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ఈ సంస్థ ద్వారా 15 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రఖ్యాత ఐటీ సంస్థలైన టిసీఎస్ (12 వేల ఉద్యోగాలు), కాగ్నిజెంట్ (రూ.1,583కోట్ల పెట్టుబడి, 8 వేల ఉద్యోగాలు) త్వరలో విశాఖ కేంద్రంగా తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ఏడాది కాలంగా మంత్రి లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటాసెంటర్లపై లక్షకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 95 ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయి. గత ఏడాది నవంబర్ లో లోకేశ్ చేసిన పెట్టుబడుల యాత్ర, జనవరిలో దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో జరిపిన చర్చలు ఫలవంతమై రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని సాకారం చేసేందుకు... పెట్టుబడులు, ఉపాధి కల్పన సబ్ కమిటీ ఛైర్మన్ గా మంత్రి లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమవుతున్నాయి.

# ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వర లక్షణాలు సత్వరమే గుర్తించాల్ని

- డిఎంహెచ్‌ఓ డాక్టర్ భాస్కరరావు..

**కురుపాం / మక్కువ, పెన్ పవర్,జూలై 23:** సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాల్లో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి,జ్వర లక్షణాలున్న వారిని త్వరగా గుర్తించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో జ్వరాలు ఏ మేరకు నమోదు అవుతున్నాయని పరిశీలనలో బాగంగా మండలంలో దబ్బగెడ్డ గ్రామంలో బుధవారం పర్యటించారు. ముందుగా గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి గ్రామస్తులకు నిర్వహించిన వైద్య పరీక్షలు,జ్వర లక్షణాలతో ఎంత మంది ఉన్నారు,అందజేసిన చికిత్సా వివరాలు తెలుసుకున్నారు.గృహ సందర్శనలు చేసి గ్రామంలో సీజనల్ వ్యాధుల ప్రభావం ఏ మేరకు ఉందో పరిశీలించారు. ఫ్రైడే డ్రైడే,పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ తీరు,త్రాగునీటి స్వచ్ఛత పరీక్షల నివేదికలు గమనించారు.గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు,జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.గ్రామంలో జ్వర నిర్ధారణ పరీక్షలు,మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతీ రోజూ ఫీవర్ సర్వే చేపట్టి నివేదికకు అందజేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.అనంతరం మక్కువ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



చేసి ఓపి వివరాల రికార్డులు పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వైద్యం దృష్ట్యా రోగులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎంఓ డాక్టర్ రఘుకుమార్,జిల్లా మలేరియా అధికారి వై.మణి,వైద్యాధికారులు డా చంద్ర శేఖర్,డా శివాజీ, ఏఎంఓ సూర్యనారాయణ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక సౌత్ సబ్ డివిజన్ ఏసీపీగా పి. శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



**గాజువాక పెన్ పవర్, జూలై 23:** గాజువాక సౌత్ సబ్ డివిజన్ కు కొత్తగా నియమితులైన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) పి. శ్రీనివాసరావు బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు గాజువాక పోలీస్ శాఖ తరఫున హృదయపూర్వక స్వాగతం పలికారు.

గాజువాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పార్థసారథి, దువ్వాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, స్టీల్ ప్లాంట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కేశవరావు పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది కూడా ఏసీపీ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏసీపీ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "శాంతిభద్రతలు పటిష్టంగా నిర్వహించడమే నా ప్రధాన బాధ్యత. ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేస్తాను" అని చెప్పారు.

## విమ్స్ కు ఇండస్ హాస్పటల్ వెంటిలేటర్ వితరణ




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 23:**విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు ఇండస్ ఆసుపత్రి వెంటిలేటర్ వితరణ చేసింది. ఈ మేరకు బుధవారం విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబుకు ఇండస్ ఆస్పత్రి ఎండి డాక్టర్ శ్రీధర్ వెంటిలేటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను వెంటిలేటర్ ను వితరణ చేయటం అభినందనీయమన్నారు. అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులకు వెంటిలేటర్ ఎంతో అవసరమని తమ వద్ద ఉన్న వెంటలెటర్ కు అదనంగా మరో వెంటిలేటర్ అందుబాటులోకి రావడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఇండస్ ఆసుపత్రి సీఈఓ చంద్రమౌళి, జీఎం ఆపరేషన్స్ సుధీర్ పాల్గొన్నారు.ద

## మంచినీటి సమస్య పై సాయి నగర్ వీధికి 10లక్షలు మంజూరు

- సర్పంచ్ దురియా పుష్పలత
- జడ్పీటీసీ పోతురాజుబాలయ్య



**చింతపల్లి పెన్ పవర్ జూలై 23:**–చింతపల్లి మేజర్ పంచాయతీలో చాలాకాలంగా నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది, పంచాయితీ నుండి సర్పంచ్ దురియా పుష్పలత అనేకమార్లు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినా సమస్య మళ్లీ పునరావృతం కావడంతో సమస్యను జడ్పిటిసి పోతురాజు బాలయ్య దృష్టికి తీసుకొని వెళ్లగా, జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్రకి తెలియజేయడమైనది, ఆమె వెంటనే స్పందించి పది లక్షల రూపాయలు మంజూరు చేసియున్నారు, అందులో భాగంగా సాయి నగర్ వీధి ప్రజలందరితో సమావేశం ఏర్పాటు చేసి జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత,

అర్ బ్ల్యూ ఎస్ డి ఈ ఈ కరుణ, జేఈఈ స్వర్ణలత ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ క్రింద వీధులంతా తిరిగి పాత గొట్టాలను గుర్తించి వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులు ఏర్పాటు చేసి వీధులలో కుళాయిలు ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటి సరఫరా కొరకు గుత్తేదారునికి అప్పగించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్,మండల అధ్యక్షులు పాంగి గణబాబు, కోటి, ముత్తా శ్రీను,గంగన్న పడాలు, రాజు,సాయినగర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక నిధులతో కొత్తగా పైప్ లైన్ లు వేయిస్తున్న జడ్పీటీసీ పోతురాజు బాలయ్యకు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు

## బాధిత కుటుంబాలకు మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి పరామర్శ...



**కురుపాం, పెన్ పవర్, జూలై -23.**కురుపాం నియోజక వర్గం కురుపాం మండలం లోని జరడ, జి .శివడ కురుపాం గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీ వాణీ పరామర్శ చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దు అని ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటా అని బాధిత కుటుంబాలకు బరోసా నిచ్చారు. ఈ పరామర్శించిన కార్యక్రమంలో మండల కన్వీనర్, గౌరీ శంకర్, ఎంపీపీ పద్మా వతి, జెడ్పీటీసీ సుజాత, సర్పంచ్ లు ఎంపీటీసీ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొట్నాపల్లి క్వారీపై శాశ్వత చర్యలు ఉండవా...?



కొట్నపల్లి క్వారీ పై తూతుమంత్రంగానే చర్యలా..?
ప్రజా జీవన విధానానికి నష్టం కలిగించే క్వారీ నీ శాశ్వతంగా నిలిపివేయాలి.
బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొండబాబు



**పెన్ పవర్ హుకుంపేట జూలై 23:**అల్లూరి జిల్లా హుకుంపేట మండలం కొట్నపల్లి క్వారీ వలన దాదాపు 10 గ్రామాల గిరిజన ప్రజలకు తీవ్రం నష్టం వస్తుందని ప్రజలు గత ఏడాది నుంచి ఆందోళన చేస్తున్నారు, పత్రికలలో ఎన్నో కథనాలు ప్రచురించిన తర్వాత రెవిన్యూ అధికారులు తూతూ మంత్రంగా తాత్కాలిక నిలుపుదల చేస్తున్నట్టు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు మండిపడ్డారు. క్వారీ శాశ్వతంగా మూసివేయాలి,క్వారీ వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని రెవెన్యూ అధికారులే గుర్తించి క్వారీ బాధిత గ్రామాల ప్రజలకు నష్టపరిహారం ఇప్పించాలని అయన అన్నారు. ఎగ్రిమెంట్ ప్రకారం పంచాయితీకి చెల్లించాల్సిన డబ్బు తక్షణమే చెల్లించాలి,ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘించి నిర్వహించిన అక్రమ మైనింగ్ పై ప్రశ్నించిన బాధితులపైనా,వాటిని నిజాయితీగా భాహ్యప్రపంచానికి తెలియాజేసిన మీడియా ప్రతినిధులు పైనా బనాయించి అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలి,కష్టం విలువ తెలియని అడ్డదారి సంపాదనకి అలవాటుపడిన పాలకులు ,అధికారులు, కొందరి వల్లనే ఈ క్వారీ కొనసాగుతుందనీ వాస్తవానికి క్వారీ కాలపరిమితి ఎపుడో ముగిసిందని నీరు,వాయు కాలుష్యం అయ్యిందని, గిరిజన రైతులు పండించిన వివిధ వాణిజ్య పంటల నష్టం విపరీతంగా జరుగుతుందని,వ్యక్తిగత ఆస్తులు నష్టం జరిగిందని.ఇంకా ఆరోగ్య సంబంధిత సమస్యల కూడా తలెత్తుతుందనీ ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తాత్కాలికంగా క్వారీ నిలిపివేస్తున్నట్టు తూతూ మంత్రం గా నోటీసులు జారీ చేయడం, సరికాదని కొన్ని రోజులు తరువాత క్వారీ నీ యధావిధిగా కొనసాగిస్తారని ఇలాంటి డ్రామాల్ని చాలానే చూశామని అయన విమర్శించారు.పాలకులు ,అధికారులుఅండదండ లతో క్వారీ ఇప్పుడు దాకా తప్పుడు అనుమతులతో కొనసాగించారని ఇప్పటికైనా గిరిజన ప్రజలకు విముక్తి కోసం శాశ్వతంగా నిలిపివేయాలనీ లేదంటే రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేస్తామని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వైఎస్ఆర్సిపి గ్రామకమిటీలు. ఏర్పాటులు..





**పెన్ పవర్ హుకుంపేట జూలై 23.** మండలం భీమవరం పంచాయతీ భీమవరం గ్రామంలో గ్రామ స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేసారు అని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు అనిల్ తెలియజేశారు. పంచాయతీ మరియు గ్రామాకమిటీలు ఏర్పాటు చేయడానికి హుకుంపేట మండల కమిటీ సభ్యులు, వైసీపీ మండల అధ్యక్షులు, పాంగి. అనిల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాలకు, ఉపాధ్యక్షులు, కాకరి. వెంకటరావు, భీమవరం గ్రామపంచాయతి సర్పంచ్ నైని సన్నిబాబు కొంతిలి సర్పంచ్ రేగం. రమేష్ ,వైసీపీ సీనియర్

నాయకులు చప్పలి. మహేష్ . ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ,కమిటీ అధ్యక్షులు నైని మాత్యరాజు గారు, ప్రధాన కార్యదర్శి నైని. కొండబాబు కార్యదర్సులుగా పాంగి. దేవనరాజు, కాకరి. మాత్యరాజు మరియు తదితరులు, ఇతర అనుబంధ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## డిఐజీ గోపీనాథ్ జట్టిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రొబేషనరీ సివిల్ ఎస్సైలు

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ విశాఖపట్నం, జూలై 23** :విశాఖపట్నం రేంజ్ డిఐజీ కార్యాలయంలో శిక్ష ణ పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ సివిల్ ఎస్సైలు డిఐజీ గోపీనాథ్ జట్టి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఐజీ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విధి నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు అందించారు.

అనంతపూర్, గ్రే హౌండ్స్ విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా, కర్నూలు ప్రాంతాలలో వివిధ రకాల శిక్షణ పొందిన తర్వాత, 5 నెలల పాటు జిల్లాల ప్రాక్టికల్ ట్రైనింగ్ కోసం వెళ్ళే ముందు డిఐజీని ఈ అధికారులు కలిశారు.

49 మంది ప్రొబేషనరీ పి ఎస్ ఐ లలో 33 మంది పురుషులు,16 మంది స్త్రీలు ఉన్నారు.వారిని క్రింది జిల్లాల వారీగా కేటాయించారు:అనకాపల్లి - 10,అల్లూరి సీతారామరాజు జిల్లా -10,విజయనగరం - 9,పార్వతీపురం మన్యం - 10, శ్రీకాకుళం - 10,డిఐజీ మాట్లాడుతూ...

పోలీస్ విభాగంలో విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ, సేవా తత్పరత అత్యంత ముఖ్య మని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణ, నేర పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం సాధన, పోలీసు లు ఎదుర్కొనే సవాళ్లను అధిగమించడానికి ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లలో విధులు, రికార్డులు, స్థానిక చట్టాలు, భౌగోళిక పరిస్తితులపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు.సహచర ఉద్యోగులు, ప్రజలతో విశ్వాసపూర్వక సంబంధాలు ఏర్పరి చినప్పుడు సమర్ధవంతమైన పోలీసింగ్ సాధ్య మవుతుందని డిఐజీ చెప్పారు.ఈ సందర్భంగా శిక్షణలో అభ్యసించిన అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఐజీ జిల్లాల ఎస్పీలు ప్రొబేషనరీ ఎస్సైలకు భవిష్యత్తు సేవలో విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిఐజీ తో పాటుఏ.ఎస్.ఆర్ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,విజయనగరం, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి,పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ శ్రీ మాధవ రెడ్డి తదితర అధికారులు, ప్రొబేషనరీ ఎస్సైలు పాల్గొన్నారు.




## సమాచార హక్కు చట్టం బలమైంది..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 23 :**
సమాజంలో సమాచార హక్కు చట్టం బలమైందని జిల్లా సూక్ష్మనీటి పారుదల అధికారి వి.రాధా కృష్ణ అన్నారు. సూక్ష్మ నీటి పారుదల ప్రాజెక్టు మరియు ఉద్యానవన శాఖ సిబ్బందికి ఉద్యాన శాఖ కార్యాలయంలో బుధవారం సమాచార హక్కు చట్టం - 2005 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి పౌరుడికి ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కు ఉందన్నారు. ఈ చట్టం ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడానికి ఉద్దేశించబడిందని తెలిపారు.

సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

ఉద్యానవన శాఖ అధికారి వై. క్రాంతి మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో సమాచార హక్కు చట్టం దోహదపడుతుందని పేర్కొన్నారు. సకాలములో సమాచారం అందించే భాద్యత, పారదర్శకత సమాచార హక్కు చట్టంతో సాధ్యమన్నారు. ప్రజల పట్ల ప్రభుత్వ వ్యవస్థ బాధ్యతాయుతంగా పని చేయాల్సిన అవసరాన్ని ఆర్టిఐ తెలియజేస్తుందని వివరించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.

ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.





**అరకులోయ పెన్ పవర్ 23:** మండల కేంద్రం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ (బాలురు) రవ్వల గూడ పాఠశాలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం బుధవారం ఆకస్మికంగా సందర్శించి పనికి నిర్వహించారు. మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పరిశీలించి,మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని,విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టాలని పాఠశాల వార్డెన్ ను ఆదేశించారు.అలాగే వంటగది స్థితిగతులను పరిశీలించి,అపరిశుభ్రంగా ఉండడంతో మందలించి పరిసరాలు పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఆశ్రమ పాఠశాలలో జ్వరాల బారిన పడిన పలువురు విద్యార్థులు సిక్ రూమ్ లో కాకుండా,వారి వారి వసతి గదిలోనే విశ్రాంతిలో ఉండడంతో,ఆశ్రమ వార్డెన్ ను మందలించి,అనారోగ్యంతో ఉన్న విద్యార్థులను ఆసుపత్రిలో చేర్పించి,చికిత్స అందించాలని వార్డెన్ ను ఆదేశించారు.విద్యార్థుల చదువు,ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్చరించి,అలసత్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు.విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పేర్కొని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.గురువులను,తల్లిదండ్రులను గౌరవించాలని తెలిపారు.విద్యార్థుల చదువు,మెను గురించి ఉపాధ్యాయలను అడిగి తెలుసుకొని,పాఠశాల రికార్డ్స్ ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

- దారేల పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహణ.
- అన్నదాత సుఖీభవ పథకంలో రైతులు పేరు నమోదు చేసుకోవాలి.
- మండల వ్యవసాయశాఖ అధికారి గిడ్డంగి మురళీకృష్ణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 23.** మండలంలో గల దారేల పంచాయతిలో దారేల, పేటమాలిపుట్టు, కుమ్మరిపుట్టు గ్రామాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాల ద్వారా రైతులకి వ్యవసాయ కార్యక్రమాల పై అవగాహన కల్పించమని మండల వ్యవసాయ శాఖ అధికారి గిడ్డంగి మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పథకంలో ఇప్పటి వరకు అర్హులు అయి ఉండి కూడ పేర్లు లిస్ట్ లో లేకుంటే వాళ్ళు తమ గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా గ్రీవెన్స్ నందు పేరు నమోదు చేసుకోవాలన్నారు. అర్హులు అయితే వెంటనే అప్రూవ్ చెయ్యటం జరుగుతుందన్నారు. తప్పు ఆధార్ సీడింగ్ అయిన రైతులు సచివాలయలకు వెళ్లి డిజిటల్ అసిస్టెంట్ దగ్గర సరి చేయుటకు అప్లై చేసుకోవాలన్నారు. పొలంలో వరి నాట్లు వేసే ముందర భీజామృతంలో ఆ వరి పిలకలు వేర్ల వరకు ముంచి నాటడం వలన తెగుళ్ల ఉద్ధృతి అసలు ఉండదన్నారు. వేరు వ్యవస్థ బాగా అభివృధి చెందటం వలన మొక్క దృఢంగా పెరుగుతుందని, ఎక్కువ పిలకలు వచ్చి దిగుబడులు పెరుగుతాయన్నారు. వరి నాట్లు వేసే ముందు చివర్లు కత్తిరించడం వలన కాండం తొలుచు పురుగులు, ఆకు ముడత పురుగులు గ్రుడ్లు, చిన్న పురుగులు నశిస్తుందని దీంతో మొక్కలు ఆరోగ్యంగా పెరుగుతాయన్నారు. ఘన జీవామృతం( ఆవు పేడ, పంట వ్యర్థాలు, కుళ్ళిన గత్తం) దమ్ము చేసే వారం ముందు వేసుకొని దమ్ము చేసుకుంటే పంట దిగుబడులు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రెట్కతులు పాల్గొన్నారు.

## ఘనంగా బండారు అప్పలనాయుడు జన్మదిన వేడుకలు.





**పరవాడ (పెన్ పవర్) జూలై 23:** యువనేత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు జన్మదిన వేడుకలు తన స్వగ్రామం వెన్నెల పాలెంలో మాజీ మంత్రి బండారు నివాసంలో బుధవారం ఉదయం ఘనంగా జరిగాయి. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యువనేతకు పూలదండలు, పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అభిమానులు టిడిపి కార్యకర్తలు నాయకుల సమక్షంలో అప్పలనాయుడు జన్మదిన కేకును కట్ చేసారు. యువనేత పుట్టినరోజును పురష్కరించుకుని టిడిపి నాయకులు పేదలకు రోగులకు పళ్ళు రొట్టెలను పంపిణీ చేశారు.స్థానిక టిడిపి నాయకులు అభి నాయుడు యువనేతకు భారీ గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు వియ్యపు చిన్నా,అట్టా సన్యాసి అప్పారావు, గొర్లి కనకారావు, పైల చిన్న అక్క నాయుడు,పైల కృష్ణ, పైలబుజ్జి, వర్రీ చంద్రశేఖర్, రతల సన్యాసిరావు, తదితరులు యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నిత్యవసర సరుకులు సకాలంలో పంపిణీ చేయాలి

తహశీల్దార్ హెచ్.అన్నాజీ రావు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 23:** ప్రతినెల పేదలకు పంపిణీ చేసే నిత్యవసర సరుకులు సకాలంలో అందించాల్సిన బాధ్యత రేషన్ డీలర్లపై ఉందని మండల తహశీల్దార్ హెచ్. అన్నాజీ రావు అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అలసత్వం లేకుండా, ప్రజలకు నష్టంలేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా 65 సంవత్సరాలు పైబడిన రేషన్ కార్డు దారులకు ఇంటికే సరుకులు పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు.అలాగే, రేషన్ కార్డు దారుల ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు అర్హులైన వారికి సమయానుసారంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ కె. సీతారాం,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎల్. బాలమజ్జి పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా వ్యతిరేక పోస్టర్ ఆవిష్కరణ బాల వికాస ఫౌండేషన్




**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జులై 23 :** ఐక్యరాజ్యసమితి నిర్ణయం మేరకుజూలై 30 న అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భాన్ని పురస్కరించు కొని బాల వికాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ మానవ అక్రమ రవాణా ను అరికట్టండి నినాదం తో రూ పొందించ్చిన పోస్టర్ ను బుధవారం ఉదయం సీతమ్మధార ప్రాంగణం లో గల డ్రెడ్జింగ్ కార్పొ రేషన్ అఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ కెప్టన్.ఎస్.దివాకర్ ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల్లో మానవ అక్రమ రవాణా కూడా ఒకటి.ఈ చర్య ద్వారా ఏం తో మంది అమాయకులు నిత్యం బలి అవుతున్నారని ఇది మనిషి.ఆశలతో ఆశయా లతో ఆటలాడుకొనే దుర్మార్గపు చర్య అని అన్నారు.ఇండియాలో ఆడ.మగా.పిల్లలు.వివిద కారణాల కోసం అక్రమ రవణా చేయబడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ అనాగి రిక చర్య కు వ్యతిరేకంగా సమాజము లో ప్రతి ఒక్కరు.సరిఅయినా అవగాహన పొందడం ద్వారాను...ప్రభుత్వం తో పాటు స్వచ్ఛంద సంస్థలు కలసి పనిచేయడం ద్వారా ఈ.అనాగి రిక చర్య ను అరికట్ట వచ్చునని సూ చించ్చారు.

ఈ.కార్యక్రమం లో బాల వికాస ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక.కార్యదర్శి నరవ ప్రకాశరావు డాక్టర్ బాబ్జి.మహ్మమ్మద్ హుస్సన్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## కార్మికులకు జీతాలు చెల్లించకుండా మేనమాషాలు లెక్కబెడుతు

**గడచిన మూడు మాసాలుగా సుమారు 200 కోట్ల రూపాయలు లాభాలు యాజమాన్య వైఖరి మార్చుకోవాలి**




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం,జూలై 23 :** స్టీల్ యాజమాన్యం ఏకపక్షంగా కార్మికులను విభాగాలు మార్చడం, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను ఉపసంహరించుకుంటూ తదితర అంశాలపై యాజమాన్య వైఖరిని తక్షణం మార్చుకోవాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరా మ్ డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన పరిపాలన భవనం ఎదుట పై అంశాలపై ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జె అయోధ్య రామ్ మాట్లాడుతూ ప్రస్తుత యాజమాన్యం ఒప్పందాలను కార్మిక హక్కులను కాలరాస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులను విభాగాలు మార్చాలంటే వారితో చర్చించాలి అనే కనీస అవగాహన లేకుండా రాత్రికి రాత్రే వారి విభా గాలను మార్చడం యాజమాన్య ఏకపక్ష నిర్ణ యానికి నిదర్శనమని ఆయన వివరించారు. గడచిన మూడు మాసాలుగా సుమారు 200 కోట్ల రూపాయలు లాభాలు వచ్చినా కార్మికుల కు చెల్లించాల్సిన జీతాలు చెల్లించకుండా మేనమాషాలు లెక్కబెడుతున్నారని ఆయన అన్నారు. హెచ్ఆర్ఏ చెల్లింపు, కరెంటు చార్జీలు తగ్గించడం వంటి చర్యలపై నేటికీ దృష్టి సారించని యాజమాన్యం వైఖరిని తక్షణం మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ నేటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు పై వ్యూహాత్మక అమ్మకాన్ని ఆపై ప్రకటన చేయలేదని ఆయన అన్నారు. ప్లాంట్ లో ఒక్కొక్క విభాగాన్ని ప్రైవేట్ వారికి అప్పగించేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. దీనికి గుర్తింపు యూనియన్ సహకరిస్తోందని దీనితో కార్మిక ప్రయోజనాలు, కర్మగార రక్షణ ప్రశ్నార్ధకముగా అవుతాయని ఆయన వివరించారు. కనుక ఈ చర్యలను తక్షణం ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు టి వి కె రాజు, బి తౌడన్న, కె గంగాధర్, పుల్లారావు తదితరులతోపాటు అధిక సంఖ్యలో వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు కార్మికులు పాల్గొన్నారు.

## రూ.100 కోట్లతో జీవీఎంసీ వార్డుల్లో అభివృద్ధి పనులు శంకుస్థాపన





భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, పెన్ పవర్, జులై 23 :** నియోజకవర్గంలోని జీవీఎంసీ వార్డుల్లో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. జీవీఎంసీ 2వ వార్డు విడదాసరి పేటలో రూ.47.15 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014- 19 మధ్యలో రికార్డు స్థాయిలో రూ.4,700 కోట్లతో భీమిలి నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని పేర్కొన్నారు. అట్టడుగు స్థానానికి దిగజారిన ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ వన్ గా నిలబెట్టాలనే లక్ష్యంతో చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చారని వివరించారు. అనంతరం విడదాసరిపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని చెబుతూ.కరపత్రాలను పంపిణీ చేశారు. పెన్షన్.. తల్లికి వందనం.ఉచిత గ్యాస్ సిలిండర్.. తదితర పథకాలు అందుతున్నాయా లేదా అనే ది ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆరా తీశారు. అర్హులైన వారందరికీ పథకాలు అందేట్టు చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్.పి.టి.సి. గాడు వెంకటప్పుడు, భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎన్.రాజు, గాడు అప్పలనాయుడు, తమ్మిన సూరిబాబు, దండి వెంకటేష్, కొప్పల రమేష్, గొలగాని నరేంద్ర కుమార్, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- వృక్షారోపణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సిఆర్పిఎఫ్ బలగాలు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 23.** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జి /198 సిఆర్పిఎఫ్ కమాండర్ ఇన్స్పెక్టర్ ఎంబి శంకర్రావు ఆద్వర్యంలో ముంచంగిపుట్టు మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణ సమీపంలో వృక్షరోపణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ కమాండర్ ఇన్స్పెక్టర్ ఎం. బి శంకర్రావు మాట్లాడుతూ.. జి/198 బెటాలియన్ కేంద్ర రిజర్వు పోలీస్ బలగాల కమాండెంట్ రామ్ పలాట్ ఆదేశాల మేరకు వృక్షారోపణ కార్యక్రమంలో భాగంగా మండల తహసిల్దార్ కార్యాలయ సమీపం చుట్టుపక్కల మొక్కలు నాటమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దీంట్లో భాగంగానే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని దీంతోనే పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని శంకర్రావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జె రామకృష్ణ, జి /198 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సిబ్బంది స్థానిక పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుచ్చరపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీ దుచ్చరపాలెం గ్రామంలో బుధవారం "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీవీ తిరుమలరావు సహాయ వ్యవసాయ సంచాలకులు - ఏడిఏ చింతపల్లి మరియు వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లి శాస్త్రవేత్త బయ్యాపురెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు వ్యవసాయ సూచనలు చేశారని గూడెం కొత్త వీధి ఇన్చార్జి వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు.ఈ సందర్భంగా వారు రైతులకు వివిధ వ్యవసాయ యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.క్రాప్ ఇన్సూరెన్స్ పై కూడా విస్తృతంగా చర్చ జరిగింది. వరి పంటకు ?646, రాగి పంటకు ?258, మొక్కజొన్నకు ?501, పసుపు పంటకు ?1336 రూపాయలు చెల్లించి మీ సేవ కేంద్రం ద్వారా క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు.వరి పంటకు ఆగస్టు 15 వరకు, మిగిలిన పంటలకు ఈ నెలాఖరు వరకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలియజేశారు. దీనికోసం రైతులు రైతు సేవ కేంద్రం ఇంచార్జి ని సంప్రదించి క్రాప్ సౌన్ సర్టిఫికెట్ కూడా తీసుకోవాలని సూచించారు. ఏపీసీఎన్ఎఫ్ ఇంచార్జి వెంకట్ రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విఏహెచ్ సింహాచలం ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది,పేసా ఉపాధ్యక్షులు సాగిన భీమేశ్వర్ పడాల్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా కలెక్టర్ ను కలసిన జాప్

- విశాఖ యూనిట్ నూతన కార్యవర్గం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 23 :** ఇటీవల ఎన్నికైన విశాఖ జిల్లా జాప్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కార్యవర్గం బుధవారం విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ను ఆయన చాంబర్లో కలిసి నూతన కార్యవర్గం వివరాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ను బొకేతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు కీర్తన్, ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, కోశాధికారి నాయుడు, యూనిట్ సలహాదారు వడ్డాది ఉదయకుమార్ తో పాటు జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులను అందరూ ఉపయోగించుకోవాలి..







**గాజువాక :పెన్ పవర్ ,జూలై 23 :** సాంకేతిక విద్యలో స్కిల్ డెవలప్మెంట్ లోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు బాటలు పడతాయని రోటరీ క్లబ్ విశాఖపట్నం జోన్ అధ్యక్షుడు వి శివకుమార్ రెడ్డి అన్నారు. స్కిల్ డెవలప్మెంట్, రోటరీ క్లబ్ విశాఖపట్నం జోన్, సంయుక్తంగా బుధవారం గాజువాక రోటరీ క్లబ్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఏడాదికి రెండు లక్షల మంది యువతకు ఆయా విభాగాల్లో శిక్షణా ఇచ్చి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని అన్నారు. దీనిలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ మరియు రోటరీ క్లబ్ విశాఖపట్నం జోన్ సంయుక్తంగా గాజువాక ఆటోనగర్ రోటరీ క్లబ్ కార్యాలయంలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులను గాజువాక పారిశ్రామిక పరిసర ప్రాంతాల్లో ఉన్న యువతి యువకులు ఉపయోగించుకోవాలని కోరారు. జన శిక్షన్ సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్ శ్రీనివాస్రావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా జన శిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణా తరగతులలో మహిళలకు కుట్టు శిక్షణ, బేకరీ, సెల్ఫోన్లో రిపేర్,ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రియల్ పెయింటింగ్ గార్మెంట్ స్టిచింగ్ (మహిళలకు ప్రత్యేక శిక్షణ ,బ్యూటీ అండ్ వెల్నెస్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరిన్ని కోర్సులు పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆయా విభాగాల్లో, 30 రోజుల నుండి 90 రోజుల వరకు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో చేరేందుకు ఆగస్టు 30వ తేదీ లోపు దరఖాస్తుదారుడు తమ ఒక పాస్ ఫోటో, ఆధార్ కార్డు కాపీలను ఆటోనగర్ రోటరీ క్లబ్ కార్యాలయంలో అందజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ సత్య శ్రీ లక్ష్మీ దేవి అధ్యక్షురాలు, వైజాగ్ సురభి రోటరీ క్లబ్ రోటేరియన్ యస్.దేవానంద్, రొటేరియన్ సత్య శ్రీ లక్ష్మీ దేవి ,అధ్యక్షురాలు, వైజాగ్ సురభి రోటరీ క్లబ్ రొటేరియన్స్ సోమశేఖర్,వెంకన్న చౌదరి,ఆర్వి రాజశేఖర్,ఉమామహేశ్వర్ రెడ్డి,రుద్రరాజు,రామరాజు,మార్కండేయులు,చిక్కా సత్యనారాయణ,బి కుమార్ రెడ్డి,బి కొండల రావు,రవివర్మ,రమేష్,జోగారావు,రమణి, సునీల్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు .

# 87వ వార్డులో వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బందితో బొండా పర్యటన





**గాజువాక :పెన్ పవర్ ,జూలై 23 :** జీవీఎంసీ 87 వ వార్డు లో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం జగన్ , వాటర్ డిపార్ట్మెంట్ డి ఈ బి శ్రీనివాసరావు తో వార్డు నిర్వాసిత కాలనీల నందు పలు ఏరియాలలో ఇంటింటికి మంచినీటి సమస్యల యొక్క పర్యటనలో భాగంగా నీటి సరఫరా నాణ్యత క్లోరినేషన్ పరీక్షలు మరియు నీటి సరఫరా ఏ విధంగా జరుగుచున్నదో పరిశీలించారు . పలుచోట్ల నీటిని వృధాగా కాలువలో వదిలేయడం జరుగుతుంది దీనిపై ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ పీ .కేదార్నాథ్, విశ్వేశ్వరరావు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది ,పరమానందం , బొడ్డ ప్రకాష్. శ్రీరామ్ మూర్తి. జై శ్రీ. బంటు వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ పై అవగాహన కల్పించిన ఆరోగ్యశాఖ సిబ్బంది



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రింతాడ సబ్ సెంటర్ మరియు రింతాడ జి టి డబ్ల్యూహెచ్ బాలికల పాఠశాలలో బుధవారం టీబీ ముక్త భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం సీనియర్ టిబి సూపర్వైజర్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులకు టిబి వ్యాధి (క్షయ వ్యాధి) గురించిన అవగాహన కల్పించబడింది. రెండు వారాలకు మించిన దగ్గు, రోజు విడిచి రోజు జ్వరం రావడం, బరువు తగ్గిపోవడం, దగ్గినపుడు నోటి నుండి రక్తం రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూపర్వైజర్ అశోక్ సూచించారు.వ్యాధి నిర్ధారణ అయినవారికి ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తోంది. 6 నెలలపాటు క్రమంగా మందులు వాడాలని, అలాగే పోషకాహారం కోసం ప్రతి రోగికి రూ.6000 ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.ఈ వ్యాధి నివారణకు పిల్లలలో బీసీజీ టీకా తప్పనిసరిగా వేయించాలనీ, అవసరమైన పెద్దలూ టీకాలు వేసుకోవాలని సూచించారు. ప్రజలందరూ టిబి వ్యాధిపై అవగాహన కలిగి ఉండి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సూపర్వైజర్ అశోక్,ఎల్ టీ ఎస్ రావు, ఎం.ఎల్.హెచ్.పి నిర్మల, పాఠశాల సిబ్బంది మరియు అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పోర్ట్ అథారిటీ ని సందర్శించిన ట్రెయినీ ఐపీఎస్ అధికారుల బృందం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 23 :**వివిధ రాష్ట్రాలకు చెందిన 28 మంది ట్రెయినీ ఐపీఎస్ అధికారుల బృందం బుధవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించారు. సముద్ర భద్రతలో ఎదురయ్యే ఆధునిక సవాళ్లు గురించి అవగాహన పొందే ఉద్దేశంతో వారు విశాఖపట్నం పోర్ట్ ను సందర్శించారు. సముద్ర భద్రతకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం పెరుగు తున్న నేపథ్యంలో, భారత ప్రభుత్వం శిక్షణలో ఉన్న అధికారులకు ఈ తరహా సందర్శనలను నిర్వహిస్తోంది.విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారులు, శిక్షణలో ఉన్న అధికారులకు సాదర స్వాగతం పలికారు. పోర్ట్లో జరుగుతు న్న వివిధ కార్యకలాపాలు, అభివృద్ధి పనులను గురించి పోర్ట్ అధికారులు సవివరంగా వివరించారు. పోర్ట్ డిప్యూటీ కన్జర్వేటర్, పోర్ట్ ఫెసిలిటీ సెక్యూరిటీ ఆఫీసర్ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు ట్రెయినీ అధికారు లకు పోర్ట్ భద్రతకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు.పోర్ట్లోని మౌలిక సదుపాయాలు, కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం, ఆధునీకరణ మరియు యాంత్రీకరణ, కవర్డ్ గోదాములు, సోలార్ పవర్ ఉత్పత్తి, పరిశ్రమల కోసం ఎస్ టి పి నీటి పునర్వినియోగం, పెట్టుబ డుల అవకాశాలు ఎగుమతులు మరియు దిగుమతులు వంటి అంశాలను పోర్ట్ అధికారు లు శిక్షణలో ఉన్న ట్రైనీ అధికారులకు వివరిం చారు. పోర్ట్ అధికారులు ఇచ్చిన ఆతిథ్యం పట్ల శిక్షణలో ఉన్న ట్రైనర్ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. పోర్ట్ కార్యకలాపాలపై పూర్తి అవగాహన కల్పించే విధంగా అధికా రులు ఇచ్చిన సమాచారం పై ట్రైనీ ఐపీఎస్ లు పోర్ట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 30 కేజీలు గంజాయితో ముగ్గురు అరెస్ట్ స్విఫ్ట్ కారు స్వాధీనం.



పెన్ పవర్. జీ.మాడుగుల జూలై(23) . జి మాడుగుల తాసిల్దార్ కార్యాలయం జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో తలుస్తున్న 30 కిలోలు గంజాయితోపాటు స్విఫ్ట్ కారు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై షణ్ముఖరావు తెలిపారు. పట్టుబడిన ముగ్గురు బెంగళూరు ప్రాంతానికి చెందిన వారిని తెలిపారు. గంజాయి విలువ లక్ష యాభై వేలు ఉంటుందని కారు స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై షణ్ముఖరావు తెలిపారు. తనిఖీలలో పోలీస్ శాఖ సిబ్బంది ఉన్నారు.

# ప్రతి పదిమందికి ఒక వాలంటరీ టీచర్





**సంపూర్ణ అక్షరాస్యత సాధనకు “అక్షరాంధ్ర “**

**మార్చి నాటికి 78 వేల 676 మందిని అక్షరాస్యులుగా చేయాడమే లక్ష్యం**

**జిల్లా కలక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం,జూలై 23 :** సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి “అక్షరాంధ్ర “ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహి స్తున్నదని జిల్లా కలక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. అక్షరాంధ్ర జిల్లా కమిటి సమావేశం కలక్టర్ అధ్యక్షతన కలక్టర్ చాంబర్ లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ అక్షరాంధ్ర కార్యక్రమంలో జిల్లాలో 78 వేల 676 మంది 15 నుండి 59 సంవత్సారాల వయసు గల వయోజనులను గుర్తించడం జరిగిందని, మార్చి 2026లోగా వీరందరినీ అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లుగా కలక్టర్ తెలిపారు. అలాగే 2029 నాటికి జిల్లాను నూరు శాతం అక్షరా స్యతా జిల్లాగా చేయడం జరుగుతుందన్నారు.

చిన్న వయసులో పాటశాలకు నోచుకోని మహిళలు, కార్మికులు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతి పది మందికి ఒక వాలంటరి టీచరును నియమించాలని, తరగతుల నిర్వహణకు గ్రామ, వార్డులలో అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటి కేంద్రాలను ఎంపిక చేసుకోవాలని, తరగతులు ప్రతిరోజు సాయంత్రం వేళల్లో 5 గంటలు నుండి 7 గంటలు లోపు నిర్వహించా లన్నారు. రాబోయే మార్చి లోగా 100 గంటలు పనిచేసి లక్ష్యం సాధించాలన్నారు. 15 గంటలు ఆడియో విజువల్ ద్వారా, 40 గంటలు క్లాస్ రూము తరగతులు, 45 గంటలు అభ్యాసన కార్యక్రమాలు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో విఓఎలు, క్లస్టర్ కో-ఆర్డినేటర్స్, సంక్షేమ విద్యా కార్యదర్శులు, వార్డు స్థాయిలో కమ్యునిటీ ఆర్గనైజర్లు, మండల స్థాయిలో ఎంపిడిఓ, తహసిల్దార్లు, ఎపిఎంలు, సిడిపిఓలు, ఎంఇఓ లు పర్యవేక్షణ చేయాలన్నారు. పట్టణ ప్రాంతంలో జోనల్ కమీషనర్లు, సిటి మిషన్ మేనజర్లు, యుసిడి ఎపిడిలు, ఎంఇఓలు, సిడిపిఓలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంపిడిఓలు ద్వారా మండల స్థాయి కమిటిలు ఏర్పాటు చేయించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని జిల్లా పరిషత్ సిఇఓ తెలిపారు. వార్డు, గ్రామస్థాయి లో వాలంటరి టీచర్లను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడి డిఆర్డిఎలకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలు కేటాయించాలని, తరగతులు సక్రమం గా జరిగే విధంగా విద్యా శాఖాధికారులు పర్య వేక్షించాలని గ్రామాలలో కమ్యునీటి హాలులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కమిటి సభ్యులకు సూచించారు. అక్షరాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా, మండల స్థాయిలో నిర్ణీత గడువులోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిం చాలని డిడి, అడల్ట్ ఎడ్యుకేషన్ సూచించారు. అక్షరాస్యతా తరగతులకు హాజరై విద్యావం తులైన వారందరికీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఓపెన్ స్కూలింగ్ ద్వారా మార్చి నెలలో సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని కలక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో అక్షరాంధ్ర జిల్లా కమిటి సభ్యులైన వేయోజన విద్యా ఉప సంచాలకులు సుబ్రహ్మణ్యం వర్మ, యుసిడి పిఓ సత్యవేణి ఐసిడిఎస్ పిడి రామలక్ష్మి, సమాచార శాఖ ఉప సంచాలకులు కె. సదారావు, విద్యా శాఖ ఎడి శ్రీనివాసు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

చింతపల్లి ఎస్సై-2 వెంకట రమణ.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 24 :-** చింతపల్లి జూనియర్ కళాశాలల్లో చింతపల్లి డివిజన్ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా ఆదేశాలతోర్యాగింగ్కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్ఐ-2 ఎం వెంకటరమణ హెచ్చరించారు. బుధవారం గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో స్థానిక రామేశ్వరం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. వినోద్ బాబు సూచించడంతో ఈ సమావేశానికి ఎస్ఐ-2 వెంకటరమణముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ర్యాగింగ్ చేస్తే ఎలాంటి మినహాయింపు లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు గౌరవాన్ని, సమాజంలో గుర్తింపును అందించాలని సూచించారు. అలాగే గంజాయి అక్రమ రవాణాకు భాగస్వామ్యంగా ఉండి గంజాయి వ్యాపారం చేపడితే కేసులు పెడతామన్నారు. మైదాన ప్రాంతాల్లో గంజాయి వ్యాపారులు మాయమాటలతో ఆకర్షించే ప్రయత్నాలు చేస్తారని, వాటికి లోనవకుండా ఉండాలని సూచించారు. గంజాయి రవాణాలో పాల్పడి అనేకమంది గిరిజనులు, విద్యార్థులు జైలు పాలవడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థులు జైలు పాలైతే వారి కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటాయని, జీవితాలు చిన్నబిన్నమయ్యే ప్రమాదం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెదబరడ ‘ఆశ్రమ పాఠశాల’లో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ అడ్మిషన్స్




**చింతపల్లి పెన్ పవర్ జూలై 23:-** చింతపల్లి మండలం పెదబరడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో టెన్త్, ఇంటర్మీడియట్ ఓపెన్ అడ్మిషన్స్ జరుగుతున్నట్టు పాఠశాల కోఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయులు వంతల చంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30 ఆఖరి తేదీ అని వంతల చంద్రబాబు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని, మరిన్ని వివరాలకు 8332936703, 7569225462 సెల్ నెంబర్స్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## దివంగత విలేఖరి పెదిరెడ్ల నాగేశ్వరరావు మూడవ వర్ధంతి



- తండ్రి మార్గాన్ని అనుసరిస్తూ పలు సేవా కార్యక్రమాలు.

**చింతపల్లి పెన్ పవర్ జూలై 23 :-** సీనియర్ పాత్రికేయుడు టీవీ5 విలేఖరి తృతీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కుమారులు గౌతం జస్వంత్ ,కుటుంబ సభ్యులు. కలిసి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారులు గౌతమ్ జస్వంత్ లు మాట్లాడుతూ తమ తండ్రి నాగేశ్వరరావు లేని లోటును వివిధ సేవా కార్యక్రమాల ద్వారా తమ తండ్రిని విజ్ఞప్తికి తెచ్చుకునే విధం పలు విధములైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వారి తండ్రి ఇక లేరు అని బంధు వర్గాలు అనుకోకూడదని సదుద్దేశంతో ఆత్మీయలతో తమ తండ్రి జ్ఞాపకార్థం మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తృతీయ వర్ధంతి సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు మరియు పాలు పంచిపెట్టారు అలాగే చింతపల్లి మండలంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన నిత్యవసర వస్తువులను ఇచ్చారు. అలాగే చిరకాలం గుర్తుంది సమస్త మానవాళికి ఉపయోగపడే విధంగా అనేక మొక్కలను వారు నాటారు. తమ తండ్రి ఒక పాత్ర కేయును గానే కాక నిత్యం ప్రతి ఒక్కరితో మమేకమై ఉండేవారన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఏ సమయంలో అయినా ఆ చోట ఆయన ప్రత్యక్షమయ్యే వారిని వారు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరిలో ఒక కుటుంబసభ్యుడిగా మెదలుతూ ప్రతి ఒక్కరితో సానిహిత్యం కలిగి ఉన్న తమ తండ్రి చిన్న వయసులోనే కాలం చేయడం చాలా బాధాకరమన్నారు.. ఈ సందర్భంగా వారి తండ్రిని గూర్చి తెలిసిన ప్రతి ఒక్కరు ప్రోత్సహిస్తుండడం చాలా ఆనందదాయకమని దానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్నేహితులు పాల్గొన్నారు.

## తమ్మెంగుల సచివాలయం ఉద్యోగులు వీడ్కోలు సభ

- స్వర్ణాంధ్ర కల నెరవేరేందుకు ఉద్యోగులు కృషి చేయాలి.
- తమ్మెంగుల సర్పంచ్ లక్ష్మయ్య, జనసేన మండలాధ్యక్షుడు బుజ్జిబాబు.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 23:-** తమ్మెంగులసచివాలయం పంచాయతీ కార్యదర్శి కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యోగుల వీడ్కోలు సభలో ముఖ్య అతిథులుగా తమ్మెంగుల పంచాయతీ సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, జనసేన పార్టీ మండలాధ్యక్షుడు వంతల బుజ్జిబాబు పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలలు కన్నారని, ఆ కలలను సాకారం చేయాలంటే సచివాలయ ఉద్యోగులు నిష్కల్మషంగా సేవలందించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు కుల, మత, రాజకీయాలకు అతీతంగా పని చేయాలని, ప్రభుత్వ పథకాలను బడుగు, బలహీన వర్గాలకు సమర్థవంతంగా అందించేందుకు ముందుండాలని సూచించారు. ప్రజల అభివృద్ధిలో సచివాలయ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు అప్పారావు, ఉపసర్పంచ్, టీడీపీ నాయకుడు సిందరి మల్లేశ్వరరావు, బూత్ కమిటీ ఇంఛార్జి వంతల భీమన్న, జనసేన నాయకుడు మర్రి మనోహర్, డిజిటల్ అసిస్టెంట్ పాంగి శ్రీను, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ రెండో పెళ్లిలో ఎప్ స్టీన్ సందడి...
# తెరపైకి సంచలన సాక్ష్యాలు!

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారిన ఎప్ స్టీన్ సెలిక్స్ కుంభకోణం.. ట్రంప్ కు సరికొత్త తలనొప్పులు తెస్తోందనే చర్చ ఇటీవల బలంగా వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో ఎప్ స్టీన్ సెక్స్ కుంభకోణం వివరాలు వెల్లడిస్తానని కబుర్లు చెప్పిన ట్రంప్.. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా మంది నాయకుల్లానే మాట మార్చారు. అది టైం వేస్ట్ వ్యవహారం అంటున్నారు. ఈలోపే ఎప్ స్టీన్ తో ట్రంప్ కు ఉన్న సంబంధాలు, అనుబంధాలపై అమెరికా మీడియాలో కథనాలు, పలువురి ఇంటర్వ్యూలు, ఇంకొందరి ఆరోపణలు హల్ చల్ చేస్తున్నాయి. ఇందులో భాగంగా.. ఎప్ స్టీన్ తో ట్రంప్ రాసుకుపూసుకు తిరిగిన ఫొటోలను వెలికితీస్తున్నాయి. ఈ సమయంలో ఎప్ స్టీన్ %-% ట్రంప్ సన్నిహిత సంబంధంపై సీ.ఎన్.ఎన్. సంచలన ఫోటోలు విడుదల చేసింది. వును... మొన్న వాల్ స్ట్రీట్ జర్నల్ బర్త్ డే లెటర్ ను బహిర్గతం చేయగా.. నిన్న కళాకారిణి మారియా ఫార్మర్ తనవైపు ట్రంప్ అదోలా చూశారని, అప్పుడు ఆయనను ఎప్ స్టీన్ తీసుకుని వెళ్లిపోయారని తన అనుభవాన్ని న్యూయార్క్ టైమ్స్ తో పంచుకోగా... తాజాగా ట్రంప్ రెండో పెళ్లిలో ఎప్ స్టీన్ చేసిన హడావుడికి సంబంధించిన సీఎన్ఎన్ ఫొటోలతో సహా బయటపెట్టింది. గత కొన్ని రోజులుగా అమెరికాలో ఎఫ్ స్టీన్ ఫైల్స్ పై తీవ్ర చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో పొలిటికల్ గా రిపబ్లికన్స్ కు డెమోక్రాట్లకు మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఈ సందర్భంగా చాలా వేళ్లు ట్రంప్ వైపు చూపిస్తున్నాయని అంటున్నారు. ట్రంప్ మాత్రం... జెఫ్రీ ఎప్ స్టీన్ తో తనకు పెద్దగా సంబంధాలు లేవని చెప్పుకొస్తున్నారు. అయితే... అమెరికా మీడియా మాత్రం ప్రెసిడెంట్ వ్యాఖ్యలకు పూర్తి విరుద్ధంగా ఆధారాలతో సహా



కథనాలు ప్రచురిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా అమెరికా పత్రిక సీఎన్ఎన్.. ట్రంప్ - ఎప్ స్టీన్ కలిసి పాల్గొన్న పలు కార్యక్రమాల ఫోటోలు, వీడియోలను వెలుగులోకి తీసుకొచ్చింది. వీటిల్లో 1993లో న్యూయార్క్ లోని హోటల్ లో జరిగిన ట్రంప్ రెండో పెళ్లిలో ఎప్ స్టీన్ పాల్గొన్న దృశ్యాలూ ఉన్నాయి. వీటితో పాటు 1990-2000 మధ్య న్యూయార్క్ లో జరిగిన విక్టోరియా సీక్రెట్ ఫ్యాషన్ షోలో ట్రంప్ - ఎప్ స్టీన్ పాల్గొనడం.. ఇద్దరు మాట్లాడుకోవడం వంటి ఆధారాలనూ సేకరించింది. ఇక ఎప్ స్టీన్ 50వ పుట్టిన రోజు సందర్భంగా... అతనికి ట్రంప్ పంపిన శుభాకాంక్షల లేఖను వాల్ స్ట్రీట్ ఇటీవల బయటపెట్టింది! ఈ సందర్భంగా... తాజాగా తన పెళ్లి ఫొటోలు బయటకు రావడం, అందులో ఎఫ్ స్టీన్ సందడి చేయడంతో ట్రంప్ సీఎన్ఎన్ కు ఫోన్ చేసి 'నన్ను ఆట పట్టిస్తున్నారా..?' అని వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. కాగా... 2002లో ఓ సందర్భంలో న్యూయార్క్ మ్యాగ్జైన్ తో మాట్లాడిన ట్రంప్... ఎప్ స్టీన్ అద్భుతమైన వ్యక్తి అంటూ కితాబిచ్చిన సంగతి తెలిసిందే.

# భర్త మృతదేహం డోర్ డెలివరీ!... ఈసారి ఏపీలోనే ఘోరం!

**హైదరాబాద్ పెన్ పవర్:** గత కొంతకాలంగా భార్యల చేతుల్లో మృత్యువాత పడుతున్న భర్తల ఘటనలు ఎన్నో తెరపైకి వస్తోన్న సంగతి తెలిసిందే. చంపేసి డ్రమ్ములో సిమెంట్ వేసిన ఘటన ఒకటైతే... భర్తను చంపి, ప్రియుడితో పాటు బైకి బాడీని తీసుకెళ్లిన ఘటన మరొకటి! ఇటీవల భర్తను చంపి, ఇంట్లోనే పాతి పెట్టి, పైన టైల్స్ పెట్టి, ప్రియుడితో పారిపోయిన ఘటన ఇంకొకటి. ఈ క్రమంలో భర్త మృతదేహం డోర్ డెలివరీ చేసిన భార్య ఘటన తెరపైకి వచ్చింది!!

అవును... గత కొంతకాలంగా భార్యల చేతుల్లో హత్య కాబడుతోన్న భర్తల సంఖ్య పెరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో వారిని ఇంట్లో తండ్రి సపోర్ట్ చేసిన ఘటనలు కొన్నైతే.. మెజారిటీ ఘటనల్లో ప్రియుడే సహకారిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో తాజాగా సోదరుడి సాయంతో భర్తను చంపి, అతని ఇంటికి తీసుకొచ్చి పడేసిన ఘటన ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాలలో జరిగింది. దీనిపై పోలీసుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి!




నంద్యాల పట్టణానికి చెందిన మేకల శేషాచలం (48) అనే వ్యక్తి పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన రమణ అనే మహిళతో చాలాకాలం క్రితం వివాహం అయ్యింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శేషాచలం నంద్యాల పట్టణంలోనే పెయింటర్ గా పని చేసేవాడు. అయితే... చాలామంది భార్యభర్తల లాగానే వీరిమధ్య మధ్య అప్పుడప్పుడు గొడవలు జరుగుతూ ఉండేవంట!

ఈ సమయంలో రెండు నెలల క్రితం కూడా భార్యాభర్తల మధ్య గొడవ జరగ్గా... రమణ పిడుగురాళ్లలోని పుట్టింటికి వచ్చి ఇక్కడే ఉంటోంది. ఈ క్రమంలో... సోమవారం తన భర్తకు ఫోన్ చేసిన రమణ... 'మా అమ్మకు ఆరోగ్యం బాగాలేదు, ఒక సారి పిడుగురాళ్లకు రా' అని కోరింది! దీంతో అతను నంద్యాల నుంచి పిడుగురాళ్లకు వచ్చాడు. అయితే... మంగళవారం ఉదయం చూసేసరికి శేషాచలం మృతి చెందాడు.

దీంతో... అతడి మృతదేహాన్ని కారులో తీసుకొని రమణ, ఆమె సోదరుడు రామయ్య కలిసి నంద్యాలకు వెళ్లారు. అనంతరం.. మృతదేహాన్ని ఇంటి వద్ద పడేశారు! అయితే... అక్కడున్న చిన్న కుమార్తెకు తండ్రి మృతిపై అనుమానం రావడంతో.. నంద్యాల పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీంతో.. పోలీసులు శేషాచలం ఇంటికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం.. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ సమయంలో... సోమవారం రాత్రి అత్తగారి కుటుంబ సభ్యులకు, శేషాచలానికి మధ్య ఘర్షణ జరిగిందని.. ఈ క్రమంలో అతని భార్య, ఆమె తమ్ముడు కలిసి అతడి కళ్లల్లో కారం చల్లి దాడి చేశారని.. ఆ దాడిలో శేషాచలం చనిపోయాడని అంటున్నారు!! దీంతో... ఈ విషయం స్థానికంగా సంచలనం రేపుతోంది!

# జైల్లో కొడుకుని పరామర్శించిన పెద్దిరెడ్డి... చంద్రబాబు పై ఫైర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ రాజకీయాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టై, ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. ఆయనకు కోర్టు ఆగస్టు 1వ తేదీ వరకూ రిమాండ్ విధించింది. ఈ సమయంలో.. జైల్లో ఉన్న తన కుమారుడిని పరామర్శించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అవును... వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సెంట్రల్ జైల్లో ఉన్న తన కుమారుడు మిథున్ రెడ్డిని ఇవాళ వైసీపీ నేతలతో కలిసి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా... గత టీడీపీ హయాంలో భారీ లిక్కర్ స్కాం జరిగిందని, ఇవాళ కూటమి సర్కార్ లోనూ దానికి మించి మద్యం అవినీతి జరుగుతోందని పెద్దిరెడ్డి ఆరోపించారు.

ఈ ఏడాది కాలంలోనే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం.. రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చిందని.. నిత్యం అవినీతి సొమ్ముతో జేబులు నింపుకోవడంలోనే చంద్రబాబు నిమగ్నమయ్యారని అన్నారు. ఈ క్రమంలో దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాంకు చంద్రబాబు ప్రభుత్వం తెరతీసిందని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు.

ఈ క్రమంలో... ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం అక్కడ ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలను తీసేసి, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిందని.. అయితే వైసీపీ హయంలో ఏపీలో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న మద్యం దుకాణాలను తీసుకుని, ప్రభుత్వమే వాటిని నిర్వహించిందని పెద్దిరెడ్డి గుర్తుచేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఏ డిస్టిలరీలకు కొత్తగా అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. దీనికి పూర్తి విరుద్ధంగా చంద్రబాబు సర్కార్ మాత్రం... ప్రభుత్వ ఆధీనంలో ఉన్న లిక్కర్ దుకాణాలను తీసేసి, ప్రైవేటు వారికి అప్పగించారని.. మద్యం రేట్లు ఎమ్మార్పీని ఉల్లంఘంచి అధిక రేట్లకు విక్రయిస్తున్నారని.. ఏపీలో మద్యం డోర్ డెలివరీ అవుతుందని.. ప్రతి గ్రామం, వార్డుల్లో బెల్ట్ షాప్ లు నడుస్తున్నాయని పెద్దిరెడ్డి విమర్శించారు. వాస్తవానికి 2014-19 టీడీపీ పాలనలో ఆఖరి సంవత్సరంలో వచ్చిన ఏడాది మద్యం ఆదాయం కేవలం రూ.17వేల కోట్లు మాత్రమేనని చెప్పిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి... తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ హయాంలో ఆఖరి ఏడాది వచ్చిన మద్యం ఆదాయం రూ.25 వేల కోట్లు అని తెలిపారు. పైగా మద్యం అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గాయని తెలిపారు.

ఇక... గతంలో మద్యాన్ని నియంత్రించేందుకు వైసీపీ ప్రభుత్వం పనిచేస్తే.. చంద్రబాబు మాత్రం మద్యాన్ని అడ్డు పెట్టుకుని తన అవినీతి దాహం తీర్చుకునే ప్రయత్నం ప్రారంభించాడని అన్నారు. ఈ సందర్భంగా తనపై ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులకు భయపడేది లేదని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు.

# టాయిలెట్ నుండి కోర్టు విచారణకు హాజరైన వ్యక్తికి 1 లక్ష జరిమానా!



**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్ హైకోర్టులో ఇటీవల ఒక ఆశ్చర్యకర సంఘటన చోటు చేసుకుంది. సామన్ అబ్దుల్ అనే వ్యక్తి వర్చువల్ విచారణకు... అది కూడా టాయిలెట్ నుంచి హాజరయ్యాడు. ఇది కోర్టు గౌరవాన్ని హరించే పని అని భావించిన న్యాయమూర్తి నిర్జర్ ఎస్. దేశాయ్ నేతృత్వంలోని ధర్మాసనం, ఆయనపై కఠినంగా స్పందించింది.

**కోర్టు గౌరవానికి భంగం: 1 లక్ష జరిమానా**

విచారణ సమయంలో టాయిలెట్‌లో ఉన్నట్లు కనిపించడం, న్యాయ వ్యవస్థ పరువును దిగజార్చే చర్యగా కోర్టు పరిగణించింది. దీంతో సామన్ అబ్దుల్‌కు ?1 లక్ష జరిమానా విధించింది. అంతేగాకుండా ఒక నెల పాటు కమ్యూనిటీ సేవ చేయాలని కూడా ఆదేశించింది.

**కోర్టు వ్యాఖ్యలు తీవ్రంగా**

ఈ ఘటనపై స్పందించిన న్యాయమూర్తి దేశాయ్, "కోర్టు గౌరవాన్ని మరుగుదొడ్డికి లాగినట్లు ఉంది" అని తీవ్రంగా విమర్శించారు. వర్చువల్ హాజరులైనా సరే, కోర్టు అనేది గౌరవనీయమైన సంస్థ అని, అక్కడ ఉండే ప్రవర్తన కూడా గౌరవప్రదంగా ఉండాల్సిందేనని అన్నారు.

**వర్చువల్ విచారణల్లో కూడా మర్యాద అవసరం**

ఈ తీర్పు, న్యాయ వ్యవస్థపై ప్రజలు కనబరిచే గౌరవాన్ని రుజువు చేసేలా ఉంది. వర్చువల్ విధానాలు సౌకర్యవంతమైనవైనా, న్యాయప్రక్రియ పవిత్రతను, నిబంధనలను పాటించాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తికీ ఉంది. కోర్టులో ఎలా ప్రవర్తించాలి, ఎలాంటి దుస్తులు ధరించాలి, ఎక్కడి నుంచే విచారణకు హాజరవ్వాలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నా, వాటిని కొంతమంది నిర్లక్ష్యం చేస్తుంటారు.

ఈ సంఘటన, కోర్టు విచారణలను తేలికగా తీసుకునే వారికి స్పష్టమైన హెచ్చరిక. న్యాయ వ్యవస్థను గౌరవించడం, విచారణల పట్ల మర్యాద చూపించడం ప్రతి పౌరుడి బాధ్యత. ఈ తీర్పు, వర్చువల్ కోర్టుల్లో కూడా క్రమశిక్షణను పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు గుర్తు చేస్తోంది.

# బిహార్ ఎన్నికల్లో మటన్ పాలిటిక్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** బిహార్ రాష్ట్రంలో ఎన్నికల వేడి అంతకంతకూ పెరుగుతోంది. ఈ రాజకీయ ఉష్ణోగ్రతల మధ్య ఇప్పుడు 'మటన్ పాలిటిక్స్' అనే సరికొత్త అంశం తెరపైకి వచ్చి హాట్ టాపిక్‌గా మారింది. ఆశ్చర్యకరంగా ఇప్పుడు ప్రధాన పార్టీల నాయకులను విమర్శించడానికి మటన్, చేపలు వంటి ఆహారపు అలవాట్లే ఆయుధాలుగా మారుతున్నాయి. అధికార ఎన్డీయే కూటమి (జేడీయూ-బీజేపీ)పై ప్రతిపక్ష ఆర్జేడీ తీవ్రస్థాయిలో ఘాటు విమర్శలు గుప్పిస్తోంది. అయితే ఇది సాధారణ రాజకీయ ఆరోపణ కాదు, మాంసాహారపు అంశాన్ని కేంద్రంగా చేసుకొని రాజకీయ ప్రయోజనాల కోసం దాడులు ముమ్మరం చేస్తున్నారు.

**తేజస్వీ యాదవ్ ట్వీట్‌తో కొత్త వివాదం**

బిహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు తేజస్వీ యాదవ్ ఇటీవల ఒక వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఇది పట్నాలో జరిగిన ఎన్డీయే సమావేశానికి సంబంధించినదని పేర్కొంటూ మటన్ విందుకు సంబంధించిన లేబుల్ ఉన్న పాత్ర వీడియోలో కనిపించిందని ఆరోపించారు. ముఖ్యంగా ఇది శ్రావణ మాసం రెండో సోమవారం రోజున వడ్డించారని ఆరోపిస్తూ భాజపా నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా తేజస్వీ "ప్రధాని మోదీ ఆశీర్వాదంతోనే భాజపా నేతలు శ్రావణ సోమవారం రోజున మటన్ విందు చేసుకుంటున్నారు. మేం తిన్న మాంసాహారం జాతీయ సమస్యగా మారుతుందా?" అంటూ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. ఆ తర్వాత కూడా ఆయన వ్యాఖ్యలను కొనసాగిస్తూ "సనాతన ధర్మంపై పెద్ద పెద్ద ప్రసంగాలు చెబుతారు, కానీ రోజూ మటన్ తినడమేనట!" అని ఎద్దేవా చేశారు.

**గతంలోనూ 'ఫుడ్ పాలిటిక్స్'.. నవరాత్రి, చేపల వివాదం**

ఇదే తేజస్వీ యాదవ్ గతంలోనూ మటన్, చేపల కారణంగా విమర్శల పాలయ్యారు. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు, నవరాత్రి సందర్భంగా తేజస్వీ చేపలు తిన్నారని బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. అప్పట్లోనూ ఇదే తరహా 'ఫుడ్ పాలిటిక్స్' నడిచింది. తాజాగా మళ్లీ అదే దృశ్యం తలెత్తుతోంది. ఈ సందర్భంగా తేజస్వీని "సీజనల్ సనాతనవాది"గా బీజేపీ నేతలు ఎద్దేవా చేశారు.

**రాజకీయాల్లో ఆహారం కీలక ఆయుధమా?**

ఇలా బిహార్‌లో మాంసాహారపు అలవాట్లపై దాడులు, విమర్శలు జోరుగా సాగుతున్నాయి. శ్రావణ మాసం, నవరాత్రుల వంటి పవిత్ర సందర్భాల్లో నేతల ఆహారపు అలవాట్లు రాజకీయ చర్చలకు కేంద్రబిందువు అవుతున్నాయి. ఇది పౌర సమాజానికి ఎంతవరకు అవసరం? ఒక నేత మాంసాహారం తీసుకుంటే అది నిజంగా ఆ పార్టీకి, పాలనకు ప్రతిబింబమా? అనేది ప్రస్తుతం ఆలోచించాల్సిన ప్రశ్న.

రైతుల సమస్యలు, నిరుద్యోగం, విద్య, ఆరోగ్యం వంటి కీలక అంశాలపై రాజకీయ నాయకులు చర్చించాల్సిన సమయం ఇది. కానీ అవన్నీ పక్కనపెట్టి, మటన్ తిన్నారా? చేపలు తిన్నారా? అన్న అంశాలే ముందుకు వస్తుండటం అభ్యుదయవాద ప్రజలెందరికీ ఆమోదయోగ్యం కాదు. బిహార్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ 'మటన్ పాలిటిక్స్' వంటి వ్యవహారాలు మళ్లీ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇది ప్రజల చైతన్యానికి ఒక పరీక్షే. అసలు సమస్యలను విస్మరించి, ద్వేషానికి బీజం వేస్తున్న ఈ ఫుడ్ పాలిటిక్స్ కంటే, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధానంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇండియాలో అత్యంత విలువైన టాప్ 10 కంపెనీలివే




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో దేశ ఆర్థికాభివృద్ధికి కీలకపాత్ర పోషిస్తున్న అగ్రగామి కంపెనీలపై ఆసక్తి నెలకొంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ఆధారంగా, భారతదేశంలో అత్యంత విలువైన టాప్-10 కంపెనీల వివరాలు, వాటి రంగాల ప్రాముఖ్యత, మార్కెట్ విలువలను పరిశీలిద్దాం.

రిలయన్స్ ఇండస్ట్రీస్ అగ్రస్థానంలో నిలిచింది. మార్కెట్ క్యాప్ ?19.30 లక్షల కోట్లతో, ఇంధనం, టెలికాం, రిటైల్, డిజిటల్ సేవలలో ఈ సంస్థ తనదైన ముద్ర వేసింది. జియో ద్వారా టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు, రిటైల్ విభాగంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలు, పునర్వినియోగ ఇంధనంపై భారీ పెట్టుబడులు దీని ప్రత్యేకతలు.

రెండో స్థానంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఉంది. ?15.34 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో, ఇది భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. రిటైల్, కార్పొరేట్ బ్యాంకింగ్ సేవలలో ఉన్నత స్థాయిని ప్రదర్శిస్తూ, హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్‌తో విలీనంతో సంస్థ స్థిరత్వం మరింత పెరిగింది.

భారతీ ఎయిర్‌టెల్ మూడవ స్థానంలో నిలిచింది. ?11.44 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో, మొబైల్, బ్రాడ్‌బ్యాండ్, డీటీహెచ్ సేవలలో దేశీయంగా, అంతర్జాతీయంగా అగ్రగామిగా ఉంది. గూగుల్‌తో భాగస్వామ్యం గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ విస్తరణకు దోహదపడుతోంది.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 11.42 లక్షల కోట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. గ్లోబల్ ఐటీ సేవల కంపెనీగా 46 దేశాల్లో డిజిటల్ సేవలను అందిస్తోంది. క్లౌడ్, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో పెట్టుబడులు దీని బలాన్ని పెంచుతున్నాయి.

ఐసీఐసీఐ బ్యాంక్ ?10.29 లక్షల కోట్లతో ఐదవ స్థానంలో ఉంది. డిజిటల్ బ్యాంకింగ్, వినియోగదారుల అనుభవాలను ఆధారంగా చేసుకుని వేగంగా అభివృద్ధి చెందుతోంది. విస్తృత బ్రాంచ్ నెట్‌వర్క్ దీని విజయానికి ఆధారం.

ఆరో స్థానంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిలిచింది. ?7.24 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో, ఇది దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్‌గా, 22,000కుపైగా బ్రాంచ్‌లతో దేశవ్యాప్తంగా విస్తరించి ప్రభుత్వ రంగంలో కీలక పాత్ర పోషిస్తోంది.

ఇన్ఫోసిస్ ఏడవ స్థానంలో ఉంది. ?6.81 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో, 50 దేశాల్లో సేవలు అందిస్తూ గ్లోబల్ ఐటీ రంగంలో ముఖ్య స్థానాన్ని కలిగి ఉంది. డిజిటల్ సేవలు, ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలలో ముందంజలో ఉంది.

ఎల్ఐసీ 5.95 లక్షల కోట్లతో ఎనిమిదో స్థానంలో నిలిచింది. దేశంలో అతిపెద్ద బీమా సంస్థగా 59% మార్కెట్ వాటాను కలిగి ఉంది. బీమా సేవలతోపాటు పెట్టుబడులలోనూ కీలక పాత్ర పోషిస్తోంది.

బజాజ్ ఫైనాన్స్ తొమ్మిదవ స్థానంలో నిలిచింది. ?5.74 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో కన్స్యూమర్, ఎస్ఎంఈ, కమర్షియల్ ఫైనాన్సింగ్ రంగాల్లో బలమైన ఉనికిని కలిగి ఉంది. డిజిటల్ సేవలలో ఆవిష్కరణలు సంస్థ విజయానికి దోహదపడుతున్నాయి.

చివరిగా, పదవ స్థానంలో హిందూస్థాన్ యునిలీవర్ ఉంది. ?5.49 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్‌తో డవ్, లక్స్, లిప్టన్ వంటి బ్రాండ్‌లతో ఎఫ్ఎంసీజీ మార్కెట్‌ను ఆధిపత్యంగా ఆక్రమించింది. బ్రాండ్ నైపుణ్యం, వినియోగదారుల విశ్వాసం సంస్థ బలంగా నిలిచాయి.

ఈ టాప్-10 సంస్థలు భారత ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేస్తున్నాయి. డిజిటలైజేషన్, టెక్నాలజీ, వినియోగదారుల నమ్మకం, పెట్టుబడుల వ్యూహాలతో ఇవి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. మార్కెట్ విలువల ఆధారంగా సంస్థల సామర్థ్యాన్ని అంచనా వేయవచ్చు, కానీ దీర్ఘకాలికంగా వీటి పనితీరు దేశ ఆర్థిక స్థిరత్వానికి ప్రతిరూపంగా మారుతోంది.

# టీసీఎస్ సగం సగం పనులు... ఉద్యోగులకు కొత్త తలనొప్పులు!




**హైదరాబాద్ పెన్ పవర్:** గత కొంత కాలంగా టీసీఎస్ పై పలు వివాదాలకు సంబంధించిన కథనాలొస్తున్న సంగతి తెలిసిందే! ఇందులో భాగంగా.. దేశీయ ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) లో లంచాలకు ఉద్యోగాలు అనే కుంభకోణం జరిగిందని.. ఇందులో భాగంగా భారీ ఎత్తున ముడుపులు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చారని గతంలో సంచలన ఆరోపణలు తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే!

ఆ తర్వాత కాలంలో... సంప్రదింపులేమీ జరపకుండానే సుమారు 2వేల మంది ఉద్యోగుల్ని వివిధ నగరాలకు బలవంతంగా బదిలీ చేసిందని.. ఫలితంగా ఆయా ఉద్యోగులకు, వారి కుటుంబాలకు తీవ్ర వేదన మిగిల్చిందని ఐటీ వర్కర్స్ యూనియన్ టీసీఎస్ పై మండిపడింది! ఇలా రకరకాల వివాదాలు అప్పట్లో వినిపించిన వేళ.. తాజాగా ఉద్యోగులకు సంబంధించిన మరో విషయం తెరపైకి వచ్చింది!

అవును... వివిధ కంపెనీల్లో రెండు నుంచి ఎనిమిదేళ్ల మధ్య ఉన్న ఉద్యోగులకు టీసీఎస్ కొలువులు ఆఫర్ చేసి.. అనంతరం జాయినింగ్ డేట్లు మాత్రం ఇవ్వడం లేదని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్ సుఖ్ మండవీయాకు బాధితులు ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. ఈ సందర్భంగా నాస్ సెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనెట్ (ఎన్.ఐ.టీ.ఈ.ఎస్.) ఈ మేరకు కేంద్రానికి లేఖ రాసింది.

ఈ సందర్భంగా... సుమారు 600 మంది అనుభవం ఉన్న వ్యక్తులకు ఆఫర్ లెటర్లు ఇచ్చిన సంస్థ.. జాయినింగ్ లో మాత్రం ఎడతెగని జాప్యం చేస్తోందని ఆ లేఖలో పేర్కొంది. సదరు ఉద్యోగులు ఆర్థిక, మానసిక, వృత్తిపరంగా దెబ్బతింటున్నారని ఆందోళన వ్యక్తంచేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరింది!

ఇదే సమయంలో... ఆ అభ్యర్థుల జాయినింగ్ డేట్లకు సంబంధించి కచ్చితంగా టైమ్ లైన్ ప్రకటించేలా జోక్యం చేసుకోవాలని కార్మిక శాఖను కోరిన ఎన్.ఐ.టీ.ఈ.ఎస్... జాప్యానికి తగిన ఆర్థిక పరిహారం కూడా ఇప్పించాలని, టీసీఎస్ ఎంప్లాయిస్ అసిస్టెంట్ ప్రోగ్రాం ద్వారా అభ్యర్థులు కోలుకొనేటట్లు సాయం చేయాలని కోరింది. దీనిపై తాజాగా టీసీఎస్ స్పందించింది!ఈ వ్యవహారంపై టీసీఎస్ స్పందించినట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఇందులో భాగంగా... తాము ఇచ్చిన అన్ని ఆఫర్లను పూర్తి చేస్తామని.. అది ఫ్రెషర్స్ అయినా, అనుభవజ్ఞులైనా.. టీసీఎస్ నుంచి ఆఫర్ లెటర్ అందుకొన్న ప్రతిఒక్కరూ కంపెనీలో ఉంటారని తెలిపింది! అయితే.. తమ వ్యాపారం డిమాండ్ ఆధారంగా జాయినింగ్ డేట్లు ఆధారపడి ఉంటాయని పేర్కొంది.ఈ సందర్భంగా స్పందించిన ఎన్.ఐ.టీ.ఈ.ఎస్. అధ్యక్షుడు, ముంబై హైకోర్టు న్యాయవాది హర్ ప్రీత్ సింగ్ సలుజా... ఈ ఆలస్యం వల్ల అభ్యర్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో... అటు ఆర్థికంగానూ, ఇటు వృత్తిపరంగానూ కుంగిపోతున్నారని అన్నారు!

## ఎయిర్ ఇండియా ప్రమాదం..మృతదేహాలు తారుమారయ్యాయ్..

# ఆందోళనలో యూకే బాధిత కుటుంబాలు






అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మృతిచెందిన వారి మృతదేహాలు తారుమారయ్యాయనే వార్తలు తీవ్ర కలకలం రేపాయి. యూకే మృతుల కుటుంబాలకు పంపించిన మృతదేహాలు తారుమారు అయినట్లు తెలుస్తోంది. దీంతో బాధితుల్లో ఒకరి బంధువులు అంత్యక్రియలను రద్దు చేసుకున్నారు. మరో కేసులో ఇద్దరు బాధితుల మృతదేహాలను ఒకే శవపేటికలో ఉంచినట్లు UK మీడియా హౌస్ చెబుతోంది.

బ్రిటిష్ మృతుల DNA లను వారి కుటుంబాలు నమూనాలతో సరిపోల్చడం ద్వారా గుర్తించేందుకు ఇన్నర్ వెస్ట్ లండన్ కరోనర్ డాక్టర్ ఫియోనా విల్కాక్స్ యత్నించగా ఈ విషయం బయటపడింది.ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరుగుతోంది. రిపోర్టుల ప్రకారం.. యుకె ప్రధానమంత్రి ఈ విషయాన్ని ప్రధాని మోదీతో లేవనెత్తే అవకాశం ఉంది.

ప్రమాదంలో మృతిచెందిన UK పౌరుల్లో చాలా మందికి అంత్యక్రియలు భారతదేశంలోనే నిర్వహించారు. అయితే 12 మృతదేహాలను UKకి పంపించారు. ఇక్కడే ప్రధాన సమస్య తలెత్తింది.

UKకి పంపిన మృతదేహాలలో కొన్ని తప్పుగా బదిలీ అయ్యాయని..బాధితుల కుటుంబాలకు వారి ఆత్మీయుల మృతదేహాలకు బదులు ఇతరుల మృతదేహాలు అందాయని వార్తలు వచ్చాయి. దీనివల్ల బాధితుల కుటుంబాలు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యాయి. అంత్యక్రియల ఏర్పాట్లు చేసుకున్న తర్వాత ఇతరుల మృతదేహాలు అందినట్లు తెలియడంతో వారు దుఖంలో మునిగిపోయారు.

టా టా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా ఈ ఘటనలో మరణించిన ప్రతి కుటుంబానికి రూ. 1 కోటి పరిహారంగా ప్రకటించింది. అంతేకాకుండా తక్షణ అవసరాల నిమిత్తం రూ. 25 లక్షల అదనపు తాత్కాలిక పరిహారం కూడా అందజేసింది. ఈ ఘటన విమానయాన చరిత్రలో ఒక విషాదకర అధ్యాయంగా మిగిలిపోయింది. ఇది మృతదేహాల గుర్తింపు, బదిలీ ప్రక్రియలలో మరింత కచ్చితత్వం, సున్నితత్వం అవసరాన్ని గుర్తుచేస్తుంది.

## పోలీసులంటూ మహిళకు 9 గంటలు నరకం..

# వీడియో కాల్ లో బట్టలు విప్పించి..




డిజిటల్ అరెస్ట్ నేరాలు మళ్లీ పెరుగుతున్నాయ్. తాజాగా బెంగళూరులో ఇద్దరు మహిళలను నేరగాళ్లు పోలీసు అధికారులం అంటూ టార్చర్ చేశారు. తొమ్మిది గంటల పాటు కొనసాగిన ఘటన అందరినీ షాక్ కి గురిచేసింది.

బెంగళూరులో నివసించే మహిళ ఆమె స్నేహితురాలు థాయిలాండ్ నుంచి వచ్చాక నేరగాళ్ల వలలో చిక్కారు. ఉదయం 8856062795 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తాము ముంబై కొలాబా స్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని.. జెట్ విమానయాన సంస్థ నరేష్ గోయల్ కేసులో మనీలాండరింగ్ వ్యవహారంలో ఆమె పేరుందని, ఒక మర్డర్ కేసులో కూడా ఇరుక్కున్నారంటూ నమ్మబలికారు నేరగాళ్లు. తాను ఎలాంటి తప్పు చేయలేదని తాను థాయిలాండ్ నుంచి వచ్చానని సదరు మహిళ చెప్పింది. నేరగాళ్లు ఆమె డెబిట్ కార్డ్ వివరాలు చెప్పి తాము నిజమైన సీబీఐ అధికారులుగా నమ్మబలికారు. దీంతో బాధితులు కాల్ నిజమేనని అనుకున్నారు. వీడియో కాల్ ద్వారా సీబీఐ కార్యాలయానికి అనుసంధానిస్తున్నట్లు చెప్పిన నేరగాళ్లు.. వారిని డిజిటల్ అరెస్ట్ చేసినట్లు చెప్పారు. 24 గంటల పాటు వాట్సాప్ వీడియో కాల్ లో అందుబాటులో ఉండాలన్నారు. అలాగే వారు చెప్పిన ఖాతాల్లోకి డబ్బు పంపాలంటూ 58వేల రూపాయలు కొట్టేశారు.

అయితే ఇక్కడితో ఆగని మోసగాళ్లు మహిళలను మెడికల్ ఎగ్జామినేషన్ చేయాలంటూ బట్టలు విప్పించారు. ఒంటిమీద ఉన్న పుట్టుమచ్చలు, గాయాలు, టాటూలను పరిశీలించారు. తమ ఇల్లు పూర్తిగా సర్వేలెన్స్ లో ఉందని ఇంట్లో నుంచి ఎక్కడికీ వెళ్లొద్దని చెప్పినట్లు బాధితులు పోలీసులకు చెప్పారు. అయితే ఈ వీడియోలను రికార్డ్ చేసిన నేరగాళ్లు మహిళలను హేళనగా మాట్లాడి ఇబ్బందికి గురిచేశారు. ఇదంతా జరుగుతున్న క్రమంలో ఇద్దరు మహిళల్లో ఒకరు తన స్నేహితులను సంప్రదించి తాము పడుతున్న ఇబ్బంది గురించి వెల్లడించింది. దీంతో అప్పటి వరకు తాము మోసగాళ్ల చేతిలో ఇరుకున్నట్లు గుర్తించిన మహిళలు స్నేహితుల సూచన మేరకు అప్రమత్తం అయ్యారు. అయినప్పటికీ వదలని నేరగాళ్లు మహిళలను బెదిరిస్తూ.. వారి వీడియోలు, ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామంటూ బెదిరింపులకు దిగారు. నేరగాళ్ల కాల్స్ బ్లాక్ చేసిన మహిళలు వెంటనే పోలీసులను సంప్రదించి కేసు నమోదు చేశారు.

# మలేరియాకు కొత్త వ్యాక్సిన్.. స్వదేశీ పరిజ్ఞానంతో అడ్‌ఫాల్సివాక్స్ వచ్చేస్తుంది




**హైదరాబాద్ పెన్ పవర్:** మలేరియా నివారణకు ఐసీఎంఆర్ కొత్త వ్యాక్సిన్ ను అభివృద్ధి చేస్తోంది. ఇది పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేస్తున్నారు. గతంలో ఉన్న వ్యాక్సిన్లు కేవలం మలేరియా పరాన్న జీవి ప్లాస్మోడియం ఫాల్సిపరం ఒక దశపై మాత్రమే పనిచేస్తాయి. ఈ కొత్త వ్యాక్సిన్ మలేరియా పరాన్న జీవి రెండు దశలపైనా సమర్థవంతంగా పనిచేస్తుంది. ప్రస్తుతం ప్రీక్లినికల్ దశలో అద్భుతమైన ఫలితాలను అందిస్తోంది. త్వరలో క్లినికల్ ట్రయల్స్ పూర్తి చేసుకొని అందుబాటులోకి రానుంది.. వివరాల్లోకి వెళితే.

మలేరియా నివారణకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ స్వదేశీ పరిజ్ఞానంతో 'అడ్‌ఫాల్సివాక్స్ (AdFalciVax%)µ అనే మల్టీ-స్టేజ్ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తోంది. ఈ వ్యాక్సిన్‌ను ICMR ఆధ్వర్యంలో భువనేశ్వర్‌లోని రీజినల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ (RMRC), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ (NIMR), డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకి చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ (NII%) సహకారంతో అభివృద్ధి చేస్తున్నారు. ఇది మేక్ ఇన్ ఇండియా చొరవలో భాగంగా దేశీయంగా అభివృద్ధి చేస్తున్న మొదటి మలేరియా వ్యాక్సిన్. అడ్‌ఫాల్సివాక్స్ అనేది రీకాంబినెంట్ చిమెరిక్ వ్యాక్సిన్. ఇది మలేరియా పరాన్నజీవి అయిన ప్లాస్మోడియం ఫాల్సిపరం రెండు కీలకమైన దశలను లక్ష్యంగా పనిచేస్తుంది. ఇది ప్రస్తుతం ఉన్న చాలా వ్యాక్సిన్‌ల కంటే విభిన్నమైనది. అవి సాధారణంగా ఒకే దశను లక్ష్యంగా పనిచేస్తాయి.

**ప్రీ-ఎరిథ్రోసైటిక్ (కాలేయ) దశ :** మానవ శరీరంలోకి పరాన్నజీవి ప్రవేశించిన వెంటనే కాలేయంలో వృద్ధి చెందే దశ.

**ట్రాన్స్‌మిషన్ (లైంగిక) దశ :** మలేరియా వ్యాప్తికి కారణమయ్యే పరాన్నజీవి దశ.

ఈ వ్యాక్సిన్ మనుషులకు మలేరియా రాకుండా కాపాడటమే కాకుండా, వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది వ్యాధి సంక్రమణను తగ్గించి, సామాజిక వ్యాప్తిని కూడా నియంత్రించే సామర్థ్యాన్ని కలిగి ఉంది.

**బెనిఫిట్స్...**

ఇప్పటికే ఉన్న WHO సిఫార్సు చేసిన RTS,S/AS01 - Mosquirix, R21/Matrix-M వ్యాక్సిన్లు ఒకే దశలో రక్షణ కల్పిస్తాయి. అయితే అడ్‌ఫాల్సివాక్స్ రెండు దశల్లో రక్షణ కల్పిస్తుంది. పరాన్నజీవి రోగనిరోధక వ్యవస్థ నుంచి తప్పించుకునే ఛాన్స్ ఉండదు. ఈ వ్యాక్సిన్ తో దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి కూడా లభిస్తుంది. ఈ వ్యాక్సిన్ లో ముఖ్యమైన బెనిఫిట్ ఏమిటంటే.. ఇది గది ఉష్ణోగ్రత వద్ద తొమ్మిది నెలలకు పైగా పనిచేస్తుంది. రవాణా ,స్టోరేజ్ చాలా సులభం. తక్కువ ఖర్చుతో కూడుకున్న వ్యాక్సిన్. దీనిని సురక్షితంగా, సులభంగా ఉత్పత్తి చేయగల బాక్టీరియల్ సిస్టమ్ అయిన లాక్టోకాకస్ లాక్టిస్ లో ఉత్పత్తి చేస్తున్నారు. ప్రస్తుతానికి అడ్‌ఫాల్సివాక్స్ ప్రీ-క్లినికల్ దశలో అద్భుతమైన ఫలితాలను చూపుతోంది. ఇది ఇంకా అభివృద్ధి ప్రారంభ దశల్లోనే ఉంది. క్లినికల్ ఉపయోగం కోసం ఆమోదం పొందలేదు.

ICMR ఈ వ్యాక్సిన్ ఉత్పత్తి ,విస్తృత వినియోగం కోసం అర్హత కలిగిన సంస్థలు, కంపెనీలు ,తయారీదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. టెక్నాలజీ బదిలీ ద్వారా వ్యాక్సిన్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.మలేరియా రహిత భారతదేశం అనే ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ స్వదేశీ వ్యాక్సిన్ ఒక కీలక సాధనంగా మారే అవకాశం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు.

# గార్డ్ ఆఫ్ హానర్‌తో గౌరవం: ఓటమితోనే రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు



**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ విధ్వంసకర ఆల్ రౌండర్ ఆంద్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగిసింది. బుధవారం (జూలై 23) ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 తర్వాత రస్సెల్ సొంతగడ్డపై గ్రాండ్ గా గుడ్ బై చెప్పాడు. మ్యాచ్ కు ముందు రస్సెల్ కు అరుదైన గౌరవం లభించింది. జమైకా వేదికగా ముగిసిన రెండో టీ20 మ్యాచ్ కు ముందు వెస్టిండీస్, ఆస్ట్రేలియా క్రికెటర్లు గార్డ్ ఆఫ్ హానర్ తో గౌరవించారు. తన ఫేర్ వెల్ మ్యాచ్ లో రస్సెల్ కు విండీస్ క్రికెట్ బోర్డు ట్రోఫీతో పాటు బ్యాట్ ను గిఫ్ట్ గా ఇచ్చి సత్కరించింది. తన చివరి మ్యాచ్ ను రస్సెల్ ఓటమితో ముగించడం విచారకరం.

ఆస్ట్రేలియాతో జరిగిన తన చివరి మ్యాచ్ లో రస్సెల్ తన విధ్వంసాన్ని చూపించాడు. కేవలం 15 బంతుల్లోనే 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 35 పరుగులు చేసి ఆసీస్ బౌలర్లపై ఆధిపత్యం చూపించాడు. బౌలింగ్ లో ఒక ఓవర్ వేసి 16 పరుగులు సమర్పించుకున్నాడు. ఆస్ట్రేలియాతో 5మ్యాచ్ ల టీ20 సిరీస్ కు ముందు గురువారం (జూలై 18) విండీస్ క్రికెట్ రస్సెల్ రిటైర్మెంట్ గురించి తెలుపుతూ అతని రిటైర్మెంట్ వార్తను నివాళి పోస్ట్‌తో వెల్లడించింది. జమైకాకు చెందిన రస్సెల్ తన చివరి రెండు మ్యాచ్ లు తన సొంతగడ్డ సబీనా పార్క్‌లో ఆడి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. అయితే రెండు మ్యాచ్ ల్లోనూ వెస్టిండీస్ ఓడిపోయింది.

2010 లో రస్సెల్ తన టెస్ట్ క్రికెట్ ద్వారా తన అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. గాలేలో శ్రీలంకపై ఆడిన ఈ టెస్ట్ రస్సెల్ కెరీర్ లో మొదటిది అదే చివరిది. 2011లో వన్డే, టీ20 ల్లో అరంగేట్రం చేశాడు. ముఖ్యంగా టీ20 క్రికెట్ లో రస్సెల్ విధ్వంసకర ఆటగాడిగా ప్రపంచ క్రికెట్ లో తనదైన ముద్ర వేశాడు. వెస్టిండీస్ తరపున ఓవరాల్ గా 86 టీ20 మ్యాచ్ లాడిన ఈ విడీస్ విధ్వంసకర వీరుడు 22.00 సగటుతో 1,122 పరుగులు చేశాడు. 163.08 స్ట్రైక్ రేట్‌తో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్ లోనూ తన మార్క్ చూపిస్తూ 30.59 సగటుతో 61 వికెట్లు కూడా పడగొట్టాడు. 56 వన్డేల్లో 2229 పరుగులు చేశాడు. 2012, 2016లో వెస్టిండీస్ జట్టు ఐసీసీ టీ20 వరల్డ్ కప్ గెలుచుకున్న జట్టులో రస్సెల్ సభ్యుడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే బుధవారం (జూలై 23) జరిగిన రెండో టీ20 వెస్టిండీస్ పై ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో అలవోకగా గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. బ్రాడం కింగ్ (51) హాఫ్ సెంచరీ చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రస్సెల్ 36 పరుగులు చేసి వేగంగా ఆడాడు. మిగిలిన వారు విఫలమయ్యారు. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 15.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసి గెలిచింది. జోష్ ఇంగ్లిస్(77), గ్రీన్ (56) భారీ భాగస్వామ్యంతో ఆస్ట్రేలియా విజయాన్ని అందుకుంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో ప్రస్తుతం ఆస్ట్రేలియా 2-0 ఆధిక్యంలో ఉంది.

# తొలి సెషన్ మనదే.. ఇంగ్లాండ్‌కు వికెట్ ఇవ్వని జైశ్వాల్, రాహుల్



**హైదరాబాద్ పెన్ పవర్:** మాంచెస్టర్ వేదికగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా నిలకడగా ఆడుతోంది. బుధవారం (జూలై 23) ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో ప్రారంభమైన ఈ మ్యాచ్ లో తొలి రోజు తొలి సెషన్ లో టీమిండియా ఆధిపత్యం చూపించింది. ఓపెనర్ రాహుల్, జైశ్వాల్ పట్టుదలగా ఆడడంతో తొలి రోజు లంచ్ సమయానికి 26 ఓవర్లలో భారత జట్టు వికెట్ నష్టపోకుండా 78 పరుగులు చేసింది. రాహుల్ (40), జైశ్వాల్ (36) క్రీజ్ లో ఉన్నారు. ఈ సెషన్ లో ఇంగ్లాండ్ బౌలర్లు ఎంతలా శ్రమించినా టీమిండియా వికెట్ తీయలేకపోయారు.

**ఆచితూచి ఆడిన రాహుల్, జైశ్వాల్:**

తొలి రోజు పిచ్ సీమర్లకు అనూకూలంగా ఉందని భావించిన స్టోక్స్.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఈ సిరీస్ లో వరుసగా నాలుగో సారి టాస్ ఓడిపోయిన గిల్ సేన బ్యాటింగ్ కు వచ్చింది. ఓపెనర్లు జైశ్వాల్, రాహుల్ ఇద్దరూ కూడా ఆచితూచి ఇన్నింగ్స్ ఆరంభించారు. ఇద్దరూ కూడా ఎలాంటి అనవసర షాట్స్ ఆడకుండా జాగ్రత్తగా బ్యాటింగ్ చేశారు. ఒక ఎండ్ లో రాహుల్ పర్వాలేదనిపించినా.. మరో ఎండ్ లో జైస్వాల్ పూర్తిగా డిఫెన్సివ్ కే పరిమితమయ్యాడు. దీంతో పరుగుల వేగం తగ్గింది.

తొలి 10 ఓవర్లలో 27 పరుగులే రాబట్టిన టీమిండియా.. తర్వాత 10 ఓవర్లలో మరో 27 పరుగులు చేసింది. లంచ్ కు ముందు మన ఓపెనర్లు జాగ్రత్తగా ఆడడంతో ఈ సెషన్ ను వికెట్ లేకుండానే ముగించింది. ఈ మ్యాచ్ ఇంగ్లాండ్ ప్లేయింగ్ 11లో షోయబ్ బషీర్ స్థానంలో ఆల్ రౌండర్ లియామ్ డాసన్ జట్టులోకి వచ్చాడు. మరోవైపు ఇండియా ఈ మ్యాచ్ లో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగుతుంది. కరుణ్ నాయర్ స్థానంలో సాయి సుదర్శన్.. ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీష్ రెడ్డి స్థానంలో శార్దూల్ ఠాకూర్.. గాయపడిన ఆకాష్ దీప్ స్థానంలో అనుషూల్ కంబోజ్ ప్లేయింగ్ 11లో చోటు దక్కించుకున్నారు.

# అఫ్ఘాన్ టీ20 మ్యాచ్ లో తండ్రీకొడుకులు.. ఫస్ట్ బాల్ కే సిక్స్ కొట్టిన కొడుకు..



**హైదరాబాద్ పెన్ పవర్:** అఫ్ఘనిస్థాన్ క్రికెట్ లో ఓ అరుదైన సంఘటన చోటుచేసుకుంది. టీ20 టోర్నమెంట్ లో తండ్రీకొడుకులు కలిసి ఆడుతున్నారు. తండ్రి రిటైర్మెంట్ ప్రకటించిన కొన్నేళ్ల తర్వాత కొడుకు అదే జట్టుకు ప్రాతినిథ్యం వహించడం తెలిసిందే. కానీ తండ్రీకొడుకులు కలిసి ఆడడం, అదీ ఫేమస్ టోర్నమెంట్ లో ప్రత్యర్థులుగా బరిలోకి దిగడం మాత్రం అరుదనే చెప్పొచ్చు. అఫ్ఘనిస్థాన్ ప్రీమియర్ టీ20 క్రికెట్ టోర్నీ అయిన స్పాగేజా క్రికెట్ లీగ్ లో ఈ అరుదైన ఘటన చోటుచేసుకుంది. అఫ్ఘనిస్థాన్ జట్టులో ఆల్ రౌండర్ గా రాణిస్తున్న మొహమ్మద్ నబీ (40) ఈ టోర్నీలో మిస్ ఐనక్ రీజియన్ జట్టు తరపున ఆడుతుండగా.. ఆయన కొడుకు హసన్ ఐసాఖిల్ (18) అమో రీజియన్ జట్టులో ఆడుతున్నాడు. తాజాగా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరగగా.. నబీ బౌలింగ్ చేశాడు. అటువైపు ఆయన కొడుకు ఐసాఖిల్ బ్యాటింగ్ చేశాడు. అయితే, తండ్రి వేసిన తొలి బంతినే ఐసాఖిల్ సిక్సర్ గా మలిచాడు.సాధారణంగా కొడుకు సిక్స్ కొడితే ఏ తండ్రికైనా సంతోషమే. స్టాండ్స్ లో ఉండి చూస్తుంటే నబీ కూడా సంతోషంతో చప్పట్లు చరిచేవాడేమో కానీ తాను వేసిన బంతిని కొడుకు సిక్సర్ కొట్టడంతో ఎలాంటి ఎక్స్ ప్రెషన్ ఇవ్వలేదు. ఆ ఓవర్ లో నబీ మొత్తం 12 పరుగులు ఇవ్వగా.. ఈ మ్యాచ్ లో ఐసాఖిల్ హాఫ్ సెంచరీ (36 బంతుల్లో 52 పరుగులు) చేశాడు.

# దీపిక రుచిని ప్రభాస్ వదల్లేకపోతున్నాడా!



గెహ్నా సిప్పీ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ప్రకాశవంతంగా కనిపిస్తుంది



డార్లింగ్ ప్రభాస్ నాన్ వెజ్ ప్రియుడు. ముక్క లేనిదే ముద్ద దిగదు. తన చుట్టూ ఉండే వాళ్లు కూడా అదే తరహా రుచులని ఆస్వాదించాలనుకుంటాడు. అందుకే తన ఇంటి నుంచి ప్రత్యకంగా వండించి మరీ సహ నటులకు, హీరోయిన్లకు పంపిస్తుంటాడు. ఈ విషయంలో హీరోయిన్లకు ప్రభాస్ ఎంతో ప్రత్యేకం. ప్రభాస్ ఇంట రుచులన్నింటిని దీపికా పదుకొణే కూడా %-%కల్కి%-% షూటింగ్ సమయంలో ఆస్వాదించింది. ప్రభాస్ పంపించిన స్పెషల్ వంటకాల గురించి చెప్పి ఎంతో మురిసిపోయింది.

మరి ప్రభాస్ కి దీపికా ఇష్ట వంట కాన్ని రుచి చూపించిందా? అంటే అవుననే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీపికా పదుకొణే ఇష్టంగా తినే ఆహారం ఒకటుంది. అదే క్వినో్వ. ఇది పూర్తిగా శాఖాహారం. కూరగాయలు..రకరకాల పప్పులు...మసాలా దినుసులతో ఈ ఐటమ్ తయారు చేస్తారు. రిచ్ కిడ్స్ ఎక్కువగా రిచ్ రెస్టారెంట్ లో ప్రిపర్ చేసే ఐటమ్ ఇది. ఈక్వినో్వ దీపిక ఎంతో ఇష్టంగా తింటుందిట. స్వయంగా తాను కూడా చేయడం నేర్చుకుందిట. దీపికకు బాగా తెలిసిన వంటకం కూడా ఇదేనట.భర్త రణవీర్ సింగ్ కూడా స్వయంగా వండి ఎంతో ప్రేమతో వడ్డిస్తుందిట. ఇదే ఐటమ్ ను ప్రభాస్ కోసం దీపిక స్పెషల్ వంటకంగా చేసి తిని పించిందిట. అప్పటి వరకూ ఈ ఐటమ్ గురించి ప్రభాస్ కి కూడా తెలియదట. దీపిక రుచి చూపించడంతో అప్పటి నుంచి రెస్టారెంట్ కి వెళ్లిన ప్రతీసారి తన ఆహారంలో క్వినో్వ కూడా ఉండేలా చూసుకుంటున్నాడుట.

డార్లింగ్ దీపికను అడిగి రెసిపీ గురించి కూడా అడిగి తెలుసుకున్నాడుట. మొత్తానికి ప్రభాస్ మెచ్చిన వెజ్ వంటకం లిస్ట్ లో కొత్తగా ఇది కూడా యాడ్ అయిందన్న మాట.రాబోయే రోజుల్లో వీరిద్దరి కాంబినేషన్ లో ఇంకెన్ని రుచులు తెరపైకి వస్తాయో చూడాలో. ప్రభాస్ -దీపిక పదుకొణే %-%కల్కి 2%-% షూటింగ్ కూడా పూర్తి చేయాలి. ఇద్దరి మధ్య అసలైన కాంబినేషన్ సన్నివేశాలు రెండవ భాగంలోనే ఉంటాయి. ఈ భాగానికి సంబంధించి షూటింగ్ డేస్ కూడా ఎక్కువగానే ఉన్నాయి. వచ్చే ఏడాది %-%కల్కి 2%-% మొదలవుతుంది.

ధనశ్రీ వర్మ సోల్‌ఫుల్ వైబ్‌లను పంచుకున్నారు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com